RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :195 | బుధవారం నవంబర్ 11, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

వందేళ్ల తర్వాత..

భారత్‌కు రానున్న 39 మంది అవశేషాలు



వందేళ్లకుపైగా తమ మ్యూజియంలో భద్రపరిచిన నాగా తెగలకు చెందిన 39 మంది పూర్వీకుల అవశేషాలను యూకేలోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తిరిగి అప్పగించింది. పిట్ రివర్స్ మ్యూజియంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో 'ఫోరం ఫర్ నాగా రికన్సిలియేషన్', నాగా హోహో సంస్థలకు ఈ అవశేషాలను అధికారికంగా అందజేసింది. వాటిని నాగాలాండ్‌కు తరలిస్తున్నట్లు ఎఫ్ఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ అప్పగింతను ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి, నాగా ప్రజలకు మధ్య ఉన్న సంబంధాల్లో ఓ చరిత్రాత్మక ఘట్టంగా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఐరీన్ ట్రేసీ పేర్కొన్నారు. బ్రిటిష్ వలస పాలనలో తన సొంత గ్రామాన్ని ఎలా తగలబెట్టారో ఎఫ్ఎన్ఆర్ ప్రతినిధి వైసియర్ సాన్యు గుర్తుచేసుకున్నారు. ఇదిలా ఉండగా.. నాగాలాండ్ రాజధాని కోహిమాలోని 'నాగా సాలిడారిటీ పార్కు'లో ఆ అవశేషాల ఖననం కోసం ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.

భారత్‌పై విష ప్రచారం..

చైనా వ్లాగర్ల తీరుపై కేంద్రం సీరియస్



- ఢాకా మురికివాడలను దిల్లీగా చూపిస్తూ వీడియోలు.
- భారత్‌పై సోషల్ మీడియాలో చైనీస్ వ్లాగర్ల తప్పుడు ప్రచారం.
- దాదాపు 150 మంది చైనీస్ జాతీయులు వీడియోలు తీసినట్లు సమాచారం.

2లో..

భారత్‌కు వ్యతిరేకంగా కొంతమంది చైనీస్ వ్లాగర్లు సామాజిక మాధ్యమాల వేదికగా విష ప్రచారం చేయడం ఇటీవల తీవ్ర వివాదాస్పదమైంది. బంగ్లాదేశ్‌లోని మురికివాడలను దిల్లీకి చెందినవి అని పేర్కొంటూ వారు చేసిన లైవ్‌స్ట్రీమింగ్‌పై భారత విదేశాంగశాఖ తీవ్రంగా స్పందించింది.

'నా బిడ్డను నదిలో పడేయడమా?'

- తొలి కాన్పుపై సోనియా

- 1969 జనవరి 18న నెలలు నిండకుండానే మగబిడ్డకు జన్మ.
- పుట్టిన కొన్ని గంటల్లోనే కన్నుమూసిన శిశువు.
- బిడ్డ మృతితో సోనియా, రాజీవ్ తీవ్ర విషాదం.
- ఇందిరాగాంధీ పర్యటన రద్దు చేసుకొని ఆసుపత్రికి రాక.
- శిశువు అంత్యక్రియలపై కుటుంబంలో చర్చ.
- బిడ్డను నదిలో వదిలేయడాన్ని సోనియా తీవ్రంగా వ్యతిరేకించారు.
- చివరకు మెహ్రౌలీలోని ఫిరోజ్ గాంధీ వ్యవసాయ క్షేత్రంలో ఖననం.
- 1970 జూన్ 19న రాహుల్ గాంధీకి జన్మనిచ్చిన సోనియా.



2లో..

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'లో వ్యక్తిగత జీవితానికి సంబంధించి అనేక విషయాలను వెల్లడించారు. తొలుత తాను తల్లిని కాబోతున్న విషయం తెలిసి కుటుంబం మొత్తం ఎంతో సంతోషించిందని.. ఎప్పుడూ గంభీరంగా కనిపించే ఇందిరా గాంధీ కూడా తనను ఆలింగనం చేసుకొని 'ఓ పెద్ద పసిపాప.. మరో పసిబిడ్డకు జన్మనివ్వబోతోంది' అని చెప్పారని అన్నారు. కానీ, ఆ ఆనందం ఎక్కువకాలం నిలవలేదని.. నెలలు నిండకుండానే మగబిడ్డ జన్మించి, గంటల్లోనే లోకాన్ని వీడిన విషయాన్ని వెల్లడించారు.

కూకట్‌పల్లిలో

భూముల వేలాన్ని అడ్డుకుంటాం: ఎంపీ ఈటల



2లో..

- ప్రజా అవసరాలకు వినియోగించాల్సిన హౌసింగ్ బోర్డు భూములను ప్రభుత్వం విక్రయించడంపై మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
- భూముల విక్రయాలను నిరసిస్తూ భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు.

గతాన్ని మర్చిపోవద్దు..

డీఎస్పీలకు సీఎం రేవంత్ సూచన



డీఎస్పీలకు సూచనలు ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

- ఏ హోదాకు వెళ్లినా గతాన్ని మర్చిపోవద్దు.
- మీ నిర్ణయాలే ప్రభుత్వ పనితీరుకు గీటురాయి.
- రాష్ట్ర భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది.

2లో..

హైదరాబాద్: మనం వచ్చిన నేపథ్యం మరిచిపోతే మన హోదాకు న్యాయం చేయలేమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (=వఋత్ష్ట్ర =వససఎ)అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీలతో ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో సీఎం, డీజీపీ సీవీ ఆనంద్, భద్రతా సలహాదారు శివధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఏ హోదాకు వెళ్లినా గతాన్ని మర్చిపోవద్దని సూచించారు. " రాష్ట్ర భవిష్యత్తును రాబోయే 30 ఏళ్లు ఎలా నడిపించాలో మీ చేతుల్లో ఉంది. మీ నిర్ణయాలే ప్రభుత్వ పనితీరుకు గీటురాయిగా మారుతాయి. పదిమంది డీఎస్పీలు అరాచకంగా వ్యవహరిస్తే రాష్ట్రంలో పరిపాలన బాగోలేదనే ఆరోపణలు వస్తాయి. శాంతిభద్రతలు క్షీణించి.. అవినీతి పెరిగిందనే ఆరోపణలు రావొచ్చు. పది మంది పోలీసులు సరిగా విధులు నిర్వర్తిస్తే ప్రభుత్వ ప్రతిష్ఠ

సీనియర్ ఐపీఎస్

సంజయ్ సస్పెన్షన్ మరోసారి పొడిగింపు



- నిధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణల కేసులో 1996 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి, అడిషనల్ డీజీపీ ఎన్.సంజయ్ సస్పెన్షన్‌ను రాష్ట్ర ప్రభుత్వం మరోమారు పొడిగించింది.

2లో..

ఎల్‌నినో ఎఫెక్ట్..

తెలంగాణలో భిన్న వాతావరణ పరిస్థితులు



2లో..

తెలంగాణలో పగటిపూట భానుడు భగభగమంటుంటే.. రాత్రి వేళల్లో చలి పంజా విసురుతోంది.

శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల అనుమతుల వివరాలివ్వండి:



ఏపీ, తెలంగాణకు కేఆర్ఎంబీ లేఖ

శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు సంబంధించి అసలు అనుమతుల వివరాలు సమర్పించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కృష్ణానదీ యాజమాన్య బోర్డు (ఖ=వీదీ) తెలిపింది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ లేఖలు రాసింది. ప్రాజెక్టుల అసలు రూపకల్పన, నీటి వినియోగం, కాల్వల సామర్థ్యం, ఆయకట్టు వివరాలతో పాటు ఆ తర్వాత చేపట్టిన మార్పులు, అదనపు నీటి అవసరాల వివరాలు ఇవ్వాలని కోరింది. కేంద్ర జలశక్తి శాఖ సూచనల మేరకు మొదట ఆమోదించిన ప్రాజెక్టు వివరాలనే ప్రామాణికంగా తీసుకొని తదుపరి మార్పులను పరిశీలించనున్నట్లు పేర్కొంది. శ్రీశైలం ప్రాజెక్టులో 11, నాగార్జునసాగర్‌లో రెండు అనుమతి లేని భాగాలు ఉన్నట్లు 2021 నాటి నోటిఫికేషన్‌లో కేంద్రం ప్రస్తావించిందని గుర్తు చేసింది. ఈ మార్పులకు సంబంధించిన సాంకేతిక అనుమతులు, కేంద్ర సంస్థల క్లియరెన్స్ వివరాలను కూడా సమర్పించాలని నవంబర్ 6న జారీ చేసిన లేఖలో రెండు రాష్ట్రాలను కోరింది.

2లో..

జనవరిలో సహకార ఎన్నికలు



2లో..

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 11, 2026

సంపాదకీయం

ఒక ప్రాథమిక హక్కు కోసం మరో ప్రాథమిక హక్కుని కోల్పోవాలా?



కులం, మతం లాంటి అస్తిత్వాలు సామాజిక--రాజకీయ--ఆర్థిక చట్రంలో ఒక విధంగా పనిచేస్తే, న్యాయ, పరిపాలనా రంగాల్లో మాత్రం వాటి అర్థాలు, చరిత్రలు ప్రత్యేక రూపాలు తీసుకుంటాయి. ఈ విషయం అక్టోబర్ 15న 'ది సెక్రటరీ టు గవర్నమెంట్ వర్సెస్ సమీర్ అహ్మద్ అండ్ అదర్స్' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా మరొక్కసారి తేటతెల్లం అయ్యింది.

తమిళనాడులో ట్యూటికొరిన్ జిల్లాకి చెందిన సమీర్ అహ్మద్ హిందూ మతంలో వెనుకబడిన తరగతులకి చెందిన ఒక కులంలో జన్మించారు. 2015లో ఇస్లాం మతం తీసుకున్నారు. తర్వాత ఇస్లాం మత ఆచారాల ప్రకారమే పెళ్లి చేసుకున్నారు. తమిళనాడులో కొన్ని ముస్లిం సమూహాలని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చారు. అందులో 'లెబెయ్' ఒకటి. వీరు చారిత్రకంగా వర్తకులు. తనను ఆ సమూహానికి చెందినవాడిగా గుర్తిస్తూ, వెనుకబడిన తరగతుల ధ్రువీకరణ పత్రం ఇవ్వమని సమీర్ అహ్మద్ 2020లో స్థానిక తహసీల్దారుకి అర్జీ పెట్టుకున్నారు. అయితే అతను కేవలం మతం మారాడే కానీ కులం కాదు కాబట్టి ఇవ్వటం కుదరదని తహసీల్దార్ తిరస్కరించారు. ఈ నిర్ణయాన్ని మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్‌లో 2022లో సమీర్ అహ్మద్ సవాలు చేశారు. ఈ కేసు అక్కడ ఉండగానే 2024లో తమిళనాడు ప్రభుత్వం ఒక ఉత్తర్వు విడుదల చేసింది. హైందవ మతం నుంచి ఎవరైనా ఇస్లాంలోకి మారితే, వారికి వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చిన ఏదైనా సమూహానికి చెందిన వ్యక్తిగా ధ్రువీకరణ పత్రం ఇవ్వవచ్చునని ఈ ఉత్తర్వు సారాంశం. దీని ప్రకారం సమీర్ అహ్మద్‌కి తాను కోరుకున్న లెబెయ్ ధ్రువీకరణ పత్రం సమకూరుతుంది. అయితే మద్రాస్ హైకోర్టు 2026లో ఈ ప్రభుత్వ ఉత్తర్వుని కొట్టివేసింది. పర్యవసానంగా సమీర్ అహ్మద్ కేసును కూడా కొట్టివేసింది. ఈ తీర్పుని తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. 'ఇస్లాం ధర్మశాస్త్రం అసమానతను వ్యతిరేకించినా కూడా వాస్తవంగా ఇస్లాంలో కూడా వర్ణ--కుల వ్యవస్థలని తలపించే సోపానుక్రమ కట్టుబాట్లు ఉన్నాయని, అయితే వాటి ఆధారం హైందవ ధర్మంలో లాగా మతంలో లేదని, అవి చారిత్రకంగా ఏర్పడిన కట్టుబాట్లు' అని వివిధ అకడెమిక్ పేపర్లని ఉటంకిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. అదే విధంగా రాజ్యాంగంలో వెనుకబడిన తరగతులు అనే కేటగిరీకి కులం ఒక్కటే ప్రాతిపదిక కాదని 35 ఏళ్ల క్రితం సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇందిరా సాహ్నే కేసులో ఇచ్చిన తీర్పును కూడా ఉటంకించింది.

అయితే ప్రస్తుత ప్రశ్న హైందవేతర మతాలలో వెనుకబడిన తరగతులు ఉన్నాయా లేవా అని కాదు. అవి కచ్చితంగా ఉన్నాయి కాబట్టే అనేక రాష్ట్రాలలో ఇస్లాంలోని వివిధ సమూహాలని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చారు. ఇక్కడ ప్రశ్న హైందవ మతానికి సంబంధించిన వెనుకబడిన తరగతుల కులం నుంచి హైందవేతర మతంలోకి-- ముఖ్యంగా ఇస్లాంలోకి-- మారినప్పుడు ఆ మతానికి సంబంధించిన వెనుకబడిన తరగతుల జాబితాలో ఉన్న ఏదైనా సమూహానికి సదరు వ్యక్తి చట్టబద్ధంగా భాగం అవుతారా లేదా అన్నది. ఈ తీర్పులో సుప్రీంకోర్టు అవ్వరు అని స్పష్టం చేసింది.

హైందవ మతంలోని ఒక కులం నుంచి ఇస్లాం మతంలోకి మారినప్పుడు అందులో కులం లాంటి సమూహంలో భాగం అవ్వడానికి కుదరదు అనీ, అందుకు ఈ సమూహంలో పుట్టి పెరిగి ఉండవలసిన అవసరం ఉంది అనీ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. దీనితో పేచీ ఉండవలసిన పని లేదు. ఏదైనా కులాన్ని లేదా సమూహాన్ని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చారు అంటే, ఆ కులం లేదా సమూహం చారిత్రక కారణాల చేత వెనుకబడింది కాబట్టి అందులో చేర్చారు అని. ఆ నిర్దిష్ట కులం లేదా సమూహం చారిత్రక పరిణామంలో భాగం కాకుండా, ఈ వెనుకబాటుతనానికి గురికాకుండా, ఆ జాబితాలో భాగం అవుతాను అని కోరడం అసంబద్ధమే అవుతుంది.

అయితే, సుప్రీంకోర్టు ఇక్కడ చేసిన కొన్ని సూత్రీకరణలు మాత్రం ఇబ్బందికరమైనవి. హైందవ మతం నుంచి హైందవేతర మతంలోకి మారినప్పుడు ఆర్థిక, విద్య, ఉద్యోగ తదితర వెనుకబాటుతనం అలాగే ఉండవచ్చేమో కానీ హైందవ మతంలో కులం ఆధారంగా ఏర్పడిన వెనుకబాటుతనం అక్కడ ఉండదు కాబట్టి ఇక్కడ ఉన్న రిజర్వేషన్లు అక్కడ కోరుకోవడం కుదరదు అని చెప్పింది. పైన ఒక చోటేమో వెనుకబాటుతనానికి కులం కేవలం ఒక ప్రాతిపదిక అని చెప్పి, ఇక్కడ కులమే పునాది అని చెప్పటం ఎంతవరకు సబబు? హైందవేతర మతాల ధర్మశాస్త్రాలలో కులానికి చోటు లేదు కాబట్టి ఆయా మతాలలో అసమానతకి కులం పునాది అవ్వదు అని సుప్రీంకోర్టు చెప్పటమంటే వాస్తవిక పరిస్థితిని కాదని వేల ఏళ్ల ధర్మశాస్త్రాలని రాజ్యాంగ నిర్ణయాలకి ఆధారం చేసుకోవడమే అవుతుంది. ఇది క్రైస్తవ మతం విషయంలో చాలా ఇబ్బందికరమైన సూత్రీకరణ అవుతుంది. ఇదే సూత్రీకరణని అడ్డుపెట్టుకుని ఈనాటికీ దళిత క్రైస్తవ, దళిత ముస్లింలకి షెడ్యూల్డ్ క్యాస్ట్ రిజర్వేషన్లని నిరాకరిస్తున్నారు. ఈ అసంబద్ధ మత ప్రాతిపదికని తొలగించాలని ప్రభుత్వ కమిషన్లే గత 40 ఏళ్లుగా సిఫార్సు చేస్తూ వచ్చాయి.

సుప్రీంకోర్టే గత 75 ఏళ్లలో అనేకానేక తీర్పులలో కులానికి మతానికి అవినాభావ సంబంధం ఉండవలసిన అవసరం లేదనీ, అటువంటి సంబంధం సామాజిక వాస్తవంగా కూడా లేదనీ చెప్పింది. ఇది ముఖ్యంగా క్రైస్తవ మతం నేపథ్యంలో చెప్పినా, ఇస్లాం మతానికి కూడా ఈ సూత్రీకరణని అన్వయిస్తూ సుప్రీంకోర్టు అనేకమార్లు వ్యాఖ్యానించింది. ఇప్పుడు అటువంటి సామాజిక వాస్తవ వ్యాఖ్యానాన్ని తిరగదోడి ధర్మశాస్త్రాలకి ప్రాధాన్యం ఇచ్చినట్టు అయ్యింది. ఈ ప్రస్తుత వ్యాఖ్యానానికి మద్దతుగా సుప్రీంకోర్టు 1950 నాటి షెడ్యూల్డ్ క్యాస్ట్ ఆర్డర్‌ను ఉటంకించింది. అయితే షెడ్యూల్డ్ క్యాస్ట్ అనేది అస్పృశ్యత అనే ఒక ప్రత్యేకమైన ఉమ్మడి సామాజిక వాస్తవికత ఆధారంగా తీసుకువచ్చిన కేటగిరీ. దానిని వెనుకబడిన తరగతుల కేటగిరికీ అన్వయించడం రాజ్యాంగపరంగా కూడా ఇబ్బందికరమైన విషయం.

ఈ విషయాన్ని మత స్వేచ్ఛ నేపథ్యం నుంచి కూడా చూడవలసిన అవసరం ఉంది. ఇటువంటి సూత్రీకరణలు ఒక రకంగా మత స్వేచ్ఛకి సంకెళ్లు వేసినట్టే. ఒకరు స్వచ్ఛందంగా, మనస్ఫూర్తిగా మతం మారాలి అనుకున్నా కూడా-- ముఖ్యంగా వెనుకబడిన తరగతులకి చెందినవారు-- ఈ సూత్రీకరణల నేపథ్యంలో తమకి రాజ్యాంగబద్ధంగా, చారిత్రకంగా దఖలుపడిన రిజర్వేషన్ హక్కుని వదులుకోవలసిన పరిస్థితి. ఒక ప్రాథమిక హక్కు కోసం మరొక ప్రాథమిక హక్కుని కోల్పోవలసిన స్థితి ఏర్పడుతుంది. ప్రాథమిక హక్కులని ఒక దానితో ఒకదానిని అన్వయిస్తూ రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించాలి అనేది ఒక న్యాయశాస్త్ర సూత్రం. దానికి ఇప్పుడు అడ్డంకులు ఎదురయ్యే పరిస్థితి ఉంటుంది. ఇన్ని అంశాలు ఇమిడి ఉన్న ఈ తీర్పులోని సూత్రీకరణలని మరొక్కసారి సమీక్షించవలసిన అవసరం ఉంది.

ఎడిటర్ చైతన్య

కూకట్‌పల్లిలో

భూముల వేలాన్ని అడ్డుకుంటాం: ఎంపీ ఈటల

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రజా అవసరాలకు వినియోగించాల్సిన హౌసింగ్ బోర్డు భూములను ప్రభుత్వం విక్రయించడంపై మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భూముల విక్రయాలను నిరసిస్తూ భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. కూకట్‌పల్లిలో జనసాంద్రత అధికంగా ఉన్నందున పార్కులు, ఆటస్థలాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా భూములను వేలం వేయడం సరికాదన్నారు. రైతుల నుంచి సేకరించిన ట్రాక్ పార్కు స్థలాన్ని సైతం విక్రయానికి పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈనెల 12న జరగనున్న భూముల వేలాన్ని కాలనీవాసులతో కలిసి అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల అనుమతుల వివరాలివ్వండి: ఏపీ, తెలంగాణకు కేఆర్ఎంబీ లేఖ

మొదటిపేజీ తరువాయి

గతంలో సెప్టెంబర్ 21, అక్టోబర్ 1, అక్టోబర్ 16, అక్టోబర్ 30 తేదీల్లో రాసిన లేఖలకు సంబంధించిన వివరాలు కూడా ఇంకా అందలేదని లేఖలో కేఆర్ఎంబీ పేర్కొంది.

2016 కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ కేటాయింపులు, మొదట ఆమోదించిన ప్రాజెక్టు రూపకల్పనలే ప్రాథమిక ప్రాతిపదికగా కొనసాగుతాయని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అక్టోబర్ 15న స్పష్టం చేసినట్లు బోర్డు తెలిపింది. ప్రాజెక్టుల పరిధిలో ఆ తర్వాత చేసిన మార్పులు, అదనంగా చేర్చిన పథకాలు, నీటి అవసరాల పెంపు వంటి అంశాలను పరిశీలించేందుకు అసలు అనుమతుల వివరాలు అవసరమని తెలిపింది. అందుకోసం రెండు ప్రాజెక్టులకు సంబంధించి మొదట అనుమతి పొందిన పరిధి, భాగాలు... ఎడమ, కుడి కాల్వల ద్వారా నీటి మళ్లింపు వివరాలు... నీటి వినియోగం, డిజైన్ అవసరాలు... ఆయకట్టు పరిధి, సాంకేతిక అనుమతుల పత్రాలు ఇవ్వాలని సూచించింది. రాష్ట్రాల హక్కులు, వాదనలకు భంగం కలగకుండా ఈ వివరాలు సేకరిస్తున్నట్లు కృష్ణా బోర్డు స్పష్టం చేసింది.

ఎల్‌నినో ఎఫెక్ట్.. తెలంగాణలో భిన్న వాతావరణ పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో పగటిపూట భానుడు భగభగమంటుంటే.. రాత్రి వేళల్లో చలి పంజా విసురుతోంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలకుపైగా నమోదవుతున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటోందని, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. "నవంబరు రెండో వారం చలికాలంలోకి ప్రవేశించాం. క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గాల్సి ఉంది. కానీ, రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో 2 నుంచి 4 డిగ్రీల వరకు అధికంగా నమోదవుతున్నాయి. దీనికి కారణం ఎల్‌నినో ప్రస్తుతం తీవ్ర దశలో ఉంది. మరో రెండు నెలలపాటు ఎల్‌నినో తీవ్ర దశలో కొనసాగే అవకాశముంది. ఉత్తర భారతదేశం నుంచి పొడిగాలుల కారణంగా .. పగటి పూట ఉష్ణోగ్రతలు కొంచెం ఎక్కువగా ఉంటున్నాయి. రాత్రిపూట క్లౌడ్ లేకపోతే.. భూమి పగటి పూట గ్రహించిన వేడినంతా తిరిగి ఆకాశంవైపు రీ రేడియేట్ చేస్తుంది. దీంతో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతుంటాయి. రాత్రి సమయాల్లో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు తక్కువగా నమోదవుతున్నాయి. పగటి పూట మాత్రం ఎక్కువగా నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణలోని కుమురం భీమ్, ఆదిలాబాద్, మంచిర్యాల ప్రాంతంలో చలితీవ్రత ఎక్కువగా ఉంటోంది. రానున్న ఏడు రోజుల్లో రాష్ట్రానికి ఎలాంటి వర్ష సూచన లేదు" అని శ్రీనివాసరావు తెలిపారు.

వెయ్యి గ్రామాల మైలురాయిని దాటిన సమగ్ర భూ రీసర్వేలి

తరతరాలుగా కొనసాగుతున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూ యజమానికి తన భూమిపై స్పష్టమైన హక్కులు, కచ్చితమైన సరిహద్దులు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయంగా, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో భూ యజమానుల ప్రయోజనాలు, వారి అభిప్రాయాలు, మనోభావాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న భూ సర్వే పురోగతిపై మంగళవారం సచివాలయంలో రెవెన్యూ ఉన్నతాధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, రైతుల నుంచి వస్తున్న స్పందన, సాంకేతిక అంశాలు, సర్వేలో పాల్గొంటున్న సిబ్బందికి ఎదురవుతున్న పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. సర్వే ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందితో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలు ఉండగా, తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల్లో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసి, నక్షాలు అందుబాటులో లేని గ్రామాలను కూడా కలుపుకొని మొత్తం 2,720 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటివరకు వెయ్యి గ్రామాల్లో రీసర్వే మైలురాయిని దాటగా, 416 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు.

125 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో సమగ్ర భూ సర్వేకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయడంతో పాటు నాణ్యత, పారదర్శకత, కచ్చితత్వం విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని మంత్రి అధికారులకు సూచించారు.

రెవెన్యూ రికార్డుల ఆధారంగానే సర్వే ప్రారంభించాలి

గ్రామాల్లో భూ సర్వే ప్రారంభించడానికి ముందుగా ఆ గ్రామానికి సంబంధించిన రెవెన్యూ రికార్డులను పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలి, రికార్డుల్లో ఉన్న వివరాలు, భూముల విస్తీర్ణం, హక్కులు, సరిహద్దులను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే వాటి ఆధారంగా క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను ప్రారంభించాలి.

సర్వే అనంతరం భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలి

సర్వే పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలి. సర్వేలో నమోదైన వివరాలను పరిశీలించుకునేందుకు, ఏవైనా అభ్యంతరాలు లేదా అభిప్రాయాలు ఉంటే తెలియజేసేందుకు వారికి తగిన అవకాశం కల్పించాలి, భూ యజమానుల అభ్యంతరాలను స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలి.

అభ్యంతరాల నమోదు, పరిష్కారంపై రైతులకు అవగాహన కల్పించాలి

సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుంది? సర్వే అనంతరం భూ యజమానులకు ఎలాంటి నోటీసులు జారీ చేస్తారు? అభ్యంతరాలను ఎలా నమోదు చేయాలి? వాటిని ఏ విధంగా పరిష్కరిస్తారు? అనే అంశాలపై గ్రామస్థాయిలో రైతులకు, భూ యజమానులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి. సర్వే ప్రక్రియపై ఎలాంటి అపోహలు, అనుమానాలు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి.

భూ యజమానుల సంతృప్తే సర్వే విజయానికి ప్రామాణికం

సర్వే కేవలం ప్రభుత్వ రికార్డుల నవీకరణకే పరిమితం కాకూడదు. ప్రతి భూ యజమానికి తన భూమిపై స్పష్టమైన హక్కులు, కచ్చితమైన హద్దులు కల్పించే

'నా బిడ్డను నదిలో పడేయడమా?'

మొదటిపేజీ తరువాయి

రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ కలిసి ఆ నవజాత శిశువు మృతదేహాన్ని ఖననం చేశారని తెలిపారు.

వెక్కి వెక్కి ఏడ్చారు..

"జనవరి 18, 1969.. ప్రసవ తేదీ కన్నా రెండు నెలల ముందే సాధారణ ప్రసవం ద్వారా ఓ మగబిడ్డకు జన్మనిచ్చా. ఇంక్యుబేటర్‌లో పెడుతున్నప్పుడు చిన్నారి మొదటి ఏడుపును విన్నాను. వాడిని చూపించడానికి రాజీవ్ నన్ను తీసుకెళ్లారు. నల్లని జుట్టు, పొడవాటి సన్నని వేళ్లు, చాలా చిన్నగా.. చక్కగా ఉన్నాడు. ఇద్దరం కలిసి శిశువును తదేకంగా చూస్తూ ఉండిపోయాం. కానీ, మా సంతోషం ఎక్కువసేపు నిలవలేదు. చిన్నారి బతుకుతుందో లేదో చెప్పలేమని వైద్యులు తెలిపారు. మరుసటి రోజు ఉదయం రాజీవ్ నా దగ్గరకు వచ్చి బిడ్డను కాపాడుకోలేకపోయామని చెప్పారు. గుండె పగిలేలా రోదించాను. ఆయన కూడా వెక్కి వెక్కి ఏడ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఇందిరా గాంధీ తన పర్యటనను రద్దు చేసుకొని వెంటనే ఆసుపత్రికి వచ్చారు. ఎరుపెక్కిన కళ్లతో ఉన్న ఆమె మమ్మల్ని ఆలింగనం చేసుకుని, చాలా సేపు మాతోనే కూర్చున్నారు. భారమైన హృదయంతోనే మరుసటి రోజు పర్యటనకు వెళ్లారు" అని సోనియా పేర్కొన్నారు.

అంత్యక్రియలపై చర్చ..

"ఆ తర్వాత శిశువు అంత్యక్రియలపై ప్రశ్నలు తలెత్తాయి. హిందూ సంప్రదాయం ప్రకారం నవజాత శిశువు మృతదేహాన్ని దహనం చేయరు. క్రిస్టియన్, పార్సీ సంప్రదాయాల ప్రకారం చేస్తే అదో పెద్ద సమస్యగా మారుతుంది. ఆ పసికందును నదిలో వదిలేయడంపైనా చర్చ జరిగింది. అయితే.. ఏదేమైనా నా బిడ్డను నదిలో పడేసేందుకు అంగీకరించే ప్రసక్తే లేదని అనుకున్నా. చివరకు మెహ్రౌలీలోని ఫిరోజ్ గాంధీ వ్యవసాయ క్షేత్రంలో ఖననం చేశారు. ఆ బాధ నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే విపక్షానికి చెందిన ఓ పత్రికలో శిశువు గురించి వచ్చిన కథనం మరింత వేదనకు గురిచేసింది. ఆ విషపూరిత పదాలు నా హృదయాన్ని ఎంతో గాయపరిచాయి. వీళ్లు ఇంత క్రూరంగా ఎలా ఉంటారు? నేనేం చేశానని ఇంత ద్వేషం? అని అనిపించేది. కాలం గడుస్తున్నకొద్దీ వీటన్నింటి నుంచి మెల్లమెల్లగా బయటపడ్డాం. అదే ఏడాది అక్టోబర్‌లో మరోసారి తల్లి కానున్న విషయాన్ని రాజీవ్‌కు చెప్పాను. ఓవైపు ఆందోళన, మరోవైపు సంతోషం.. 1970 జూన్ 19న రాహుల్‌కు జన్మనిచ్చా" అని సోనియా తెలిపారు.

భారత్‌పై విష ప్రచారం..

మొదటిపేజీ తరువాయి

అది దురదృష్టకర ఘటన అని పేర్కొంది. అసలేం జరిగిందంటే..

ఇటీవల కొంతమంది చైనీస్ వ్లాగర్లు తమ సోషల్ మీడియా ఖాతాల్లో భారత్‌లోని జీవన స్థితిగతులపై వీడియోలు పోస్ట్ చేశారు. ఢాకాలోని మురికివాడల దృశ్యాలను చూపిస్తూ.. అవన్నీ దిల్లీ ప్రాంతాలని అసత్య ప్రచారం చేశారు. దాదాపు 150 మంది చైనీస్ జాతీయులు ఈ వీడియోలను రికార్డు చేసినట్లు సమాచారం.

వీటిపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్‌వాల్ మంగళవారం మీడియా సమావేశంలో స్పందించారు. "ఈ విషయంపై మీడియాలో వచ్చిన నివేదికలను చూశాం. ఏ దేశాన్నయినా వక్రీకరించి చూపించే ఇలాంటి ప్రయత్నాలు దురదృష్టకరం. విదేశీ వ్యక్తుల సాయంతో కొంతమంది ఢాకాను దిల్లీగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నట్లు అనిపిస్తోంది. అయితే, ఇలాంటి తప్పుడు కథనాలతో వారు విశ్వసనీయతను కోల్పోతారనే విషయం గుర్తుంచుకోవాలి. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నా" అని పేర్కొన్నారు.

జనవరిలో సహకార ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా దాదాపు రూ.11 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ఒప్పందాలు జరగనున్నాయని, తద్వారా 11 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు మంత్రులంతా తప్పనిసరిగా హాజరుకావాలని సీఎం ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రానికి రూ.31 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, వీటి ద్వారా 25 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. వచ్చే జనవరిలో సహకార ఎన్నికలు నిర్వహిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

షెడ్యూల్ ప్రకారమే సొసైటీ, పంచాయతీ, సహకార ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్నికలు పూర్తికాగానే పరిపాలనను తిరిగి అభివృద్ధి మూడ్‌లోకి తీసుకెళ్లాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి కేబినెట్ సమావేశంలో నిత్యావసర వస్తువుల ధరలు, జీఎస్‌డీపీపై చర్చించాలని నిర్ణయించారు. ప్రజలకు నిత్యావసరాలు అందుబాటు ధరల్లో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే కూరగాయల ధరలు కొంతమేర తగ్గాయని మంత్రులు వివరించగా.. బియ్యం ధరలు కూడా తగ్గేలా చూడాలని సీఎం సూచించారు.

సీనియర్ ఐపీఎస్ సంజయ్ సస్పెన్షన్ మరోసారి పొడిగింపు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: నిధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణల కేసులో 1996 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి, అడిషనల్ డీజీపీ ఎన్.సంజయ్ (ఖూ ఖూఅయ్యిఎ) సస్పెన్షన్‌ను రాష్ట్ర ప్రభుత్వం మరోమారు పొడిగించింది. ఆయన పదవీ విరమణ తేదీ 2027 మార్చి 31 వరకు లేదా అతనిపై ఉన్న క్రిమినల్ విచారణ ముగిసే వరకు సస్పెన్షన్ పొడిగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆల్ ఇండియా సర్వీసెస్ రూల్స్ 1969లోని రూల్ 3(1) ప్రకారం 2024 డిసెంబర్ 3న సంజయ్‌ను తొలిసారిగా సస్పెండ్ చేశారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ- అగ్నిమాపక సేవల విభాగం డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన కాలంలో అగ్ని- చీూజ- వెబ్ పోర్టల్ అభివృద్ధి, నిర్వహణకు సంబంధించిన ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడం, నిధుల దారిమళ్లింపునకు పాల్పడటం వంటి ఆరోపణలున్నాయి.

ఏపీ సీఐడీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పనిచేసిన సమయంలో.. ఎస్సీ, ఎస్టీ బాధితుల హక్కులు, పీఓఏ చట్టం-1989పై పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించే శిక్షణ కోసం కేటాయించిన నిధులను సొంతానికి వాడుకుని భారీగా అవినీతికి పాల్పడటం వంటి అభియోగాలపై కేసు నమోదైంది. సంజయ్ సస్పెన్షన్ గడువు ముగియనున్న తరుణంలో ప్రభుత్వ సమీక్షా కమిటీ ఈనెల 6న ప్రత్యేకంగా సమావేశమై భద్రతా అంశాలను పరిశీలించింది. విజయవాడ ఏసీబీ 2024 డిసెంబర్ 24న నమోదు చేసిన కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని, మరికొంతమంది కీలక సాక్షులను విచారించాల్సి ఉందని, ఎఫ్ఎస్ఎల్ నివేదికలు రావాల్సి ఉందని ఏసీబీ డీజీ నివేదించారు. ఐపీఎస్ క్యాడర్‌లో సంజయ్ అత్యున్నత హోదాలో ఉన్న వ్యక్తి కావడంతో.. ఇప్పుడు సస్పెన్షన్‌ను రద్దు చేస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, దర్యాప్తును ప్రభావితం చేస్తారని సమీక్షా కమిటీ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో ఆల్ ఇండియా సర్వీసెస్ రూల్స్ 3(3)లోని విచక్షణాధికారాలను ఉపయోగించి, సంజయ్ వయోపరిమితి ప్రకారం రిటైర్ అయ్యే 2027 మార్చి 31వ

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 11, 2026

తెలంగాణ జెన్‌కోకు రోజుకు 75 వేల టన్నుల బొగ్గు

సింగరేణి-జెన్ కో సమన్వయ సమావేశంలో
సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి

హైదరాబాద్ నవంబరు 10, జన తెలంగాణ

రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, తెలంగాణ జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు రోజుకు 75 వేల టన్నుల బొగ్గు సరఫరా చేయాలని సింగరేణి నిర్ణయించింది. ఒడిశాలోని నైనీ బొగ్గు గని నుంచి యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి రోజుకు కనీసం 16 వేల టన్నుల బొగ్గు రవాణా జరిపేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

మంగళవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, తెలంగాణ జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీష్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఉన్నతస్థాయి సమన్వయ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు తెలంగాణ జెన్‌కో కేంద్రాలకు బొగ్గు సరఫరాపై సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాజా సమావేశంలో తెలంగాణ జెన్కో కు జరుగుతున్న సరఫరాను మరింత పెంచాలని నిర్ణయించారు.

జెన్‌కో థర్మల్ కేంద్రాలకు బొగ్గు రవాణాలో ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాతే ఇతర రాష్ట్రాల విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సంస్థ డైరెక్టర్లు, ఏరియా జనరల్ మేనేజర్లకు



సూచించారు.

గత మూడు నాలుగేళ్లతో పోల్చి చూసినా సరే ఈ ఏడాది తెలంగాణ జెన్‌కోకు ఎక్కువ బొగ్గు సరఫరా చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరిగితే సింగరేణి తన సామర్థ్యం మేరకు మరింత బొగ్గు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

నైనీ గనిలో ప్రస్తుతం రోజుకు సుమారు 20 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే ప్రస్తుతం 3 లక్షల టన్నుల బొగ్గు నిల్వ ఉందని సీఎండీ తెలిపారు. ఈ నేపథ్యంలో యాదాద్రికి బొగ్గు రవాణాను పెంచడానికి చర్యలు తీసుకోవాలని జెన్ కో కు సూచించారు. ఒడిశా లో స్థానికంగా రవాణా సమస్యల వల్ల బొగ్గు రవాణాలో కొంత జాప్యం జరుగుతోందని, ఈ నెలాకరు నుంచి 16 వేల టన్నులను తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జెన్ కో సీఎండీ డాక్టర్ హరీష్ వివరించారు. గని నుంచి సమీప రైల్వే సైడింగ్ వరకు రోడ్డు మార్గంలో జరుగుతున్న బొగ్గు రవాణాను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. గత సమావేశాల తర్వాత బొగ్గు రవాణా పెరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు జెన్ కో లతో సహా స్థానికంగా ఉండే పలు ప్రైవేట్ సంస్థలు కూడా నైనీ బొగ్గు కోసం విజ్ఞప్తి చేస్తున్న విషయాన్ని నైనీ జీఎం ప్రస్తావించారు.

నైనీ లో ఉత్పత్తి అవుతున్న బొగ్గులో మొదటి ప్రాధాన్యంగా తెలంగాణ జెన్ కోకు సరఫరా చేయాలని, మిగిలిన బొగ్గును కూడా ఇతర సంస్థల అవసరాల కోసం రవాణా చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి సీఎండీ మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతీ రోజు నైనీ బొగ్గు రవాణా విషయంలో తెలంగాణ జెన్ కో అధికారులతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు.

సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, తిరుమలరావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు. తెలంగాణ జెన్‌కో డైరెక్టర్ (కోల్ అండ్ లాజిస్టిక్స్) నాగ్యతో పాటు రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాల చీఫ్ ఇంజినీర్లు, ఇతర అధికారులు హాజరయ్యారు.

–చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

ప్రయాణికులకు మెరుగైన సేవలందించడమే టీజీఎస్ ఆర్టీసీ ధ్యేయం :

రాష్ట్రవ్యాప్తంగా 86 ప్రధాన బస్ స్టేషన్లను ఆధునిక సౌకర్యాలతో మోడల్ బస్ స్టేషన్లుగా తీర్చిదిద్దేదుకు శ్రీకారం.
రోజుకు 5,000 కంటే ఎక్కువ రద్దీ ఉన్న బస్ స్టేషన్ల గుర్తింపు
సమాచార వ్యవస్థ పటిష్టం -- అన్ని బస్ స్టేషన్లలో సీసీటీవీల ఏర్పాటుకు సన్నాహాలు

హైదరాబాద్ నవంబర్ 10 జన తెలంగాణ

రాష్ట్రవ్యాప్తంగా బస్సుల్లో ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా 'తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ' (ు+ూ=ుజ) కీలక నిర్ణయానికి శ్రీకారం చుట్టింది.

బస్ స్టేషన్లలో రద్దీ నిర్వహణను సమర్థవంతంగా చేపట్టడంతో పాటు, ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలను మరింత బలోపేతం చేసేందుకు సంస్థ సరికొత్త కార్యాచరణ సిద్ధం చేసింది..ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగుపరచడం, బస్ స్టేషన్ల నిర్వహణను బలోపేతం చేయడం, ప్రయాణీకుల రాకపోకలు సజావుగా సాగేలా చూడటంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రధాన బస్ స్టేషన్లలో వసతులను మరింత విస్తరించడం కోసం యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపడుతోంది.

ఇందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ప్రతిరోజూ 5,000 మందికి పైగా ప్రయాణికుల రద్దీ ఉండే 86 ప్రధాన బస్ స్టేషన్లను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికే ప్రత్యేకంగా



గుర్తించి, ఆ ప్రదేశాలలో మెరుగైన ప్రయాణీకుల సమాచార మరియు ప్రసార సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ 86 బస్ స్టేషన్లన్నింటిలోనూ ప్రయాణికుల అవసరం కోసం ఒక కంట్రోలర్ ను నియించడంతో పాటూ ప్రత్యేక విచారణ, సంప్రదింపు నంబర్లను ఏర్పాటు చేశారు. దీనివల్ల ప్రయాణికులు తమకు కావలసిన బస్సు సర్వీసులు మరియు సమయాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి ఆటంకం లేకుండా తెలుసుకోగలుగుతారు. అంతేకాకుండా బస్సు కార్యకలాపాలపై స్పష్టమైన మరియు తాజా సమాచారాన్ని అందించేందుకు వీలుగా కొత్త బస్సు టైమ్‌టేబుల్ బోర్డులను కూడా అన్ని బస్ స్టేషన్లలో త్వరలోనే ప్రదర్శించనున్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సర్వీసులకు సంబంధించి ముఖ్యంగా మొదటి మరియు చివరి బస్సు సమయాల గురించి క్రమం తప్పకుండా సమాచారం అందించేందుకు బస్ స్టేషన్లలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ (ూూూ) ఏర్పాటు చేశారు. ప్రయాణీకుల భద్రత, బస్ స్టాండ్లలో రద్దీ నిర్వహణ మరియు కార్యకలాపాల పర్యవేక్షణను మరింత పటిష్టం చేసేందుకు త్వరలో అన్ని బస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఈ ప్రతిపాదిత సీసీటీవీ వ్యవస్థలను సంబంధిత ప్రాంతీయ కార్యాలయాలు, ప్రధాన కార్యాలయానికి నేరుగా అనుసంధానిస్తారు. దీనివల్ల ప్రయాణీకుల రాకపోకలు, బస్ స్టాండ్లలో రద్దీ పరిస్థితులు మరియు బస్ స్టేషన్ కార్యకలాపాలను కేంద్రీకృత పర్యవేక్షణ ద్వారా నిరంతరం సమర్థవంతంగా పరిశీలించడానికి వీలవుతుంది.

టీజీఎస్ఆర్టీసీ బస్ స్టేషన్లలో ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించడం, రద్దీ నిర్వహణను నిర్ధారించడం మరియు సురక్షితమైన, మరింత సౌకర్యవంతమైన, మెరుగైన వ్యవస్థీకృత ప్రయాణాన్ని అందించడమే యాజమాన్యం ప్రధాన ఉద్దేశ్యం. తెలంగాణ వ్యాప్తంగా ప్రయాణీకుల సౌకర్యాలను నిరంతరం మెరుగుపరచడానికి మరియు ప్రజా రవాణా సేవలను మరింత బలోపేతం చేయడానికి టీజీఎస్ఆర్టీసీ ఎల్లవేళలా కట్టుబడి ఉందని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి వెల్లడించారు...

ు+=జుణజూ కార్యకలాపాలపై ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ గారి సమీక్ష

పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
సంస్థ పనితీరు, అమలవుతున్న పథకాల పురోగతిని వివరించిన వైస్ చైర్మన్ అండ్ ఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

హైదరాబాద్ నవంబర్ 10 జన తెలంగాణ

రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఐఏఎస్ గారి కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (ు+=జుణ-జూ) కార్యకలాపాలపై పరిచయ, సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ు+=జుణజూ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ు+ూ్రాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ సంస్థ విధులు, పరిపాలనా కార్యకలాపాలు, అమలు చేస్తున్న



వివిధ పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రధానంగా మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం, పీఎం సూర్య ఘర్ పథకం, పీఎం-కుసుమ్ పథకం, ఇంధన పొదుపు కార్యక్రమాలు, పునరుత్పాదక ఇంధన విద్యుత్ కొనుగోళ్లలో సాధించిన పురోగతి, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలను ప్రజెంటేషన్‌లో వివరించారు.

రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ు+=జుణజూ చేపడుతున్న కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరు, కొనసాగుతున్న ప్రాజెక్టుల స్థితిగతులు, సంస్థ భవిష్యత్ ప్రణాళికలపై సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశంలో ు+=జుణజూ జనరల్ మేనేజర్ జి.ఎస్.వి. ప్రసాద్, మేనేజర్ (ఫైనాన్స్) శ్రీనివాస్ రెడ్డి, ఖూవీ+ కన్సల్టెంట్ వెంకట్, ు+=జుణజూ కన్సల్టెంట్ కిరణ్ కుమార్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.50 లక్షల విరాళం

- దాతలు ముందుకు రావడం సంతోషం: డిజిపి సి. వి. ఆనంద్
- పోలీసు కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి చేయూత: ఆప్టిమస్ గ్రూప్ చైర్మన్ డి. శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ నవంబర్ 10: జన తెలంగాణ

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ఆప్టిమస్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ పార్ట్‌నర్ డాక్టర్ డి. శ్రీనివాసరెడ్డి రూ.50 లక్షల విరాళం అందించారు. మంగళవారం మైండ్ స్పేస్ లోని పెరెల్ క్లబ్ లో నిర్వహించిన ఓపెన్ హౌస్ సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్‌కు విరాళం చెక్కును అందజేశారు.

ఈ నిధులను పాఠశాలలో తరగతి గదులు, సైన్స్, టెక్నాలజీ ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా వసతులు, డిజిటల్ విద్యా సదుపాయాల అభివృద్ధికి వినియోగించనున్నారు. పోలీసు సిబ్బంది పిల్లలతోపాటు సాధారణ ప్రజల కుటుంబాలకు చెందిన పిల్లలకు సైతం సమాన ప్రాతిపదికన నాణ్యమైన విద్యను అందించడమే ఈ పాఠశాల లక్ష్యం.

విరాళం అందించిన డాక్టర్ శ్రీనివాసరెడ్డిని డీజీపీ సీవీ ఆనంద్ ఈ సందర్భంగా అభినందించారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో అత్యుత్తమ విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు, దాతలు ముందుకొచ్చి సహకారం అందించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఇతర రంగాల్లోనూ మెరుగైన అవకాశాలు కల్పించేలా పాఠశాలను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..



పోలీసులంటే తనకు ఎంతో గౌరవమని, సమాజ భద్రత కోసం వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. పోలీసు కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో విరాళం ఇచ్చినట్లు తెలిపారు. విద్య ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, ఎస్ఎస్‌సీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ఐటీ రంగానికి చెందిన సంస్థలు, ఆర్టీసీ, ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యకు మాత్రమే సమాజాన్ని మార్చగలిగే శక్తి



కూకట్పల్లి నవంబర్ 10 జన తెలంగాణ

విద్యకు మాత్రమే సమాజాన్ని మార్చగలిగే శక్తి ఉందని అలాంటి విద్యకు రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని లిటీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే బిసి ఓవర్సీస్ విద్యా నిధి స్కీమ్ కింద రౌలకోల వంశీ విదేశీ విద్యకు అర్హత పొందాడు మేరకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి సంబంధిత పత్రాన్ని మంగళవారం పార్టీ కార్యాలయంలో రమేష్ గారు సదరు విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యను చదవడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధితోపాటు సమాజ అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు ప్రభుత్వ ఆర్థిక సాయంతో విదేశాలు వెళ్లి ఉన్నత చదువులు చదివిన వారు డబ్బు సంపాదించి తిరిగి మాతృదేశానికి రావాలని ఇక్కడ సేవలు అందించాలని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలనివిద్యార్థికి సూచించారు ఈ సందర్భంగా విద్యార్థిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, నాగార్జున ,శ్రీనివాస్ బాబు ,మస్తాన్ రెడ్డి, క్రాంతి, లక్ష్మయ్య, బాలరాజు ,రమణ ,ఆసిఫ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నో బిన్ -- నో ట్రేడ్ కార్యక్రమంలో భాగంగా నార్సింగి సర్కిల్‌లో విస్తృత తనిఖీలు



సైబరాబాద్ నవంబర్ 10: జన తెలంగాణ

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, శేరిలింగంపల్లి జోన్, నార్సింగి సర్కిల్ 45 పరిధిలోని 126వ వార్డు గండిపేటలో నో బిన్ -- నో ట్రేడ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా 126వ వార్డు పరిధిలోని జన్వాడ, మిజ్జగూడ మరియు గౌలిదొడ్డి గ్రామాల్లో వ్యాపార సముదాయాలను తనిఖీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రతి వ్యాపారస్తుడు తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, తడి చెత్త మరియు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని అధికారులు సూచించారు. దుకాణాల పరిసరాల్లో చెత్తను రోడ్లపై వేయకుండా పరిశుభ్రతను పాటించాలని అవగాహన కల్పించారు.

నో బిన్ -- నో ట్రేడ్ నిబంధనలను పాటించని వ్యాపారస్తులపై తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన వారికి మొత్తం ?3,200 జరిమానా విధించడం జరిగింది.

మున్సిపల్ నిబంధనలను ప్రతి వ్యాపారస్తుడు తప్పనిసరిగా పాటించాలని, దుకాణాల వద్ద డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

నార్సింగి సర్కిల్ పరిధిలో పరిశుభ్రతను మెరుగుపరచడం, వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయడం మరియు ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా నో బిన్ -- నో ట్రేడ్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించడం జరుగుతుంది. సైబరాబాద్

నవంబర్ 9 నుంచి 4 వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన జీహెచ్ఎంసీ



హైదరాబాద్ నవంబర్ 10 జన తెలంగాణ

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) 09.11.2026 నుండి 05.12.2026 వరకు అన్ని 30 సర్కిళ్లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించనుంది.

ఈ కార్యక్రమం 'ప్రగతి 50 నగరాల' ఫ్రేమ్‌వర్క్ యొక్క కీలక పనితీరు సూచికల (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ఆధారంగా రూపొందించబడింది. ప్రతి వారానికి ఒక థీమ్ ఉంటుంది, మరియు ప్రతి పనిదినానికి ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక చేయబడింది.

రెండవ రోజు కార్యాచరణ: నీటిపై తేలుతున్న వ్యర్థాలు, పూడిక, చెత్తాచెదారం తొలగింపు; ప్రవేశ మార్గాల వద్ద డంపింగ్‌ను నిరోధించడం; జీహెచ్ఎంసీ యొక్క అన్ని 30 సర్కిళ్లలో సైన్ బోర్డుల ఏర్పాటు. శుభ్రం చేయబడిన చెరువులు/వలలు/మురుగు కాలువలు/నాలాల సంఖ్య (సంఖ్య): 57; నీటిపై తేలుతున్న వ్యర్థాలు, పూడిక ఉ చెత్తాచెదారం తొలగింపు 43.6 మెట్రిక్ టన్నులు, డంపింగ్ ప్రవేశ మార్గాల వద్ద నియంత్రణలోకి తీసుకున్నవి 21, ఏర్పాటు చేసిన సైన్ బోర్డుల సంఖ్య (1).

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 11, 2026

పాలమూరును వెయ్యేళ్లకు సరిపడా విధ్వంసం చేసింది కాంగ్రెస్ పార్టీ

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 10 జన తెలంగాణ



పాలమూరును వెయ్యేళ్లకు సరిపడా విధ్వంసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు

తల్లి చనిపోతే దినాలు, కర్మ చేసుకోవడానికి నెత్తిన నీళ్లు చల్లుకోవడానికి కరంటు లేదు, నీళ్లు లేవు అని శాసనసభలో రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పుకున్నాడు. ఇది కాంగ్రెస్ పరిపాలన అని ఎద్దేవా చేసింది రేవంత్ రెడ్డి. నువ్వు మరిచిపోయావని గుర్తుచేస్తున్నాం అని

పాలమూరు పచ్చబడ్డదే కేసీఆర్ నాయకత్వాన. కాంగ్రెస్ పార్టీ సమైక్య రాష్ట్రంలో పాలమూరును కలపకుంటే అప్పర్ క్రిష్ణా, భీమా, ఆర్డీఎస్, తుంగభద్ర హై లెవెల్ కాలువల ద్వారా 1960 దశకం నాటికే పాలమూరులో 20 లక్షల ఎకరాలు గ్రావిటీ ద్వారా పాలమూరు జిల్లాలో పారి ఉండేది.

కాంగ్రెస్ తెలంగాణను ఆంధ్రతో కలపడం, నిజాం కాలం నాటి ప్రాజెక్టుల ప్రతిపాదనలను కాంగ్రెస్ ముఖ్యమంత్రులు పక్కనపెట్టి పాలమూరు ప్రజల గొంతు కోసింది కాంగ్రెస్ పార్టీ. ఆ రోజే గ్రావిటీ ప్రాజెక్టులు కట్టుకుని ఉంటే ఈ రోజు పాలమూరు రైతాంగం లిఫ్టుల కోసం ఎదురు చూడ్షల్సిన పరిస్థితి ఉండేది కాదు. కాంగ్రెస్ చేసిన దుర్మార్గం, విధ్వంసం మూలంగా మూడు తరాల పాలమూరు కోలుకోకుండా చేసింది.

దానిని సరిచేసే ప్రయత్నం కేసీఆర్ చేసుకుంటూ వచ్చారు. దానిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ అన్ని ప్రయత్నాలు చేసింది. అయినా అన్ని అడ్డంకులు అధిగమించి కేసీఆర్ రూ.35 వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేశారనీ

పాలమూరు నీళ్లను వినియోగించుకుంటే ఈ రోజు పాలమూరు ముఖచిత్రం మారిపోయి ఉండేది. ఇప్పుడున్న నీళ్లను వాడుకోమన్నా పట్టించుకోవడం లేదు

పంటలు వేయొద్దని చెప్పిన మొదటి సీఎంగా రేవంత్ రెడ్డి నిలబడిపోతాడు. ఆరుతడి పంటలు వేయమని చెప్పారు. మరి వాళ్ల నీళ్లు, కరంటు సంగతి ఏంటి అన్న విషయం ఎందుకు చెప్పడం లేదనీ మండిపడ్డారు

రేవంత్ రెడ్డికి అలస్యంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు .. ప్రభుత్వ ఖర్చుతో పుట్టినరోజు చేసుకున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అయి ఉంటాడనీ తెలిపారు

ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటైన వేదికల మీద తన పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం, అక్కడ రాజకీయాలు మాట్లాడడం, అందులో ప్రతిపక్ష పార్టీని, ప్రతిపక్ష నాయకుడిని ధూషించడం రేవంత్ కే చెల్లింది

సమాజం గమనిస్తుంది అన్న విషయాన్ని కూడా బేఖాతరు చేస్తూ ఎవ్వడేమన్న అనుకోని నేను ఇట్లే మాట్లాడతా ఒక అజ్ఞానంతో కూడిన అహంకార పూరితమైనటువంటి ప్రదర్శిస్తున్నాడు

రాష్ట్రం యొక్క ఖ్యాతిని, పరువును మాత్రమే కాకుండా, ముఖ్యమంత్రి స్థానానికి ఉండే మర్యాదను కానీ ఏనాడు కాపాడే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేయకపోవడం బాధాకరం అని పేర్కొన్నారు

రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటన తిప్పడు తిరునాళ్లకు పోయిండు .. రానే వచ్చిండు అన్నట్లుంది .. సొంత నియోజకవర్గానికి వెళ్లడంలో ప్రత్యేకత ఏంటి ? కొడంగల్ పర్యటనకు పాలమూరుకు ఏం సంబంధం ? మిగిలిన 13 నియోజకవర్గాలకు చేసింది ఏంటి ?

కేసీఆర్ పాలనలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చేయడంతో పాటు, రాష్ట్రంలోని అయిదు, ఆరు నియోజకవర్గాలు మినహా మిగిలిన నియోజకవర్గాలకు లక్ష ఎకరాల చొప్పున నీళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో పనిచేసి సాగునీరు అందించారు అని తెలిపారు

కేసీఆర్ చేసిన పనులు ఎక్కడికి వెళ్లినా కనిపిస్తూ వెక్కిరిస్తున్నందునే రేవంత్ రెడ్డి ఏమీ చేయలేక కేసీఆర్, కేటీఆర్ స్మరణ చేస్తూ తిట్లదండకం చేస్తున్నావు .. తిట్లు తిండిపెట్టవు, ఎండిన పంటలకు నీళ్లు ఇవ్వవు, రైతన్నలకు మనోధైర్యం ఇవ్వవు అని

35 నెలలలో పాలమూరుకు పట్టుమని రేవంత్ రెడ్డి చేసిన పనులు ఏంటి ? పాలమూరు ప్రజలకు వచ్చిన ఉపాధి ఏంటి చూయించాలి ? కనీసం అదనంగా ఒక్క ఎకరాకు అయినా సాగునీళ్లు వచ్చాయా ? పదే పదే ప్రశ్నిస్తే మొక్కుబడిగా పాలమూరు ప్రాజెక్టులు సందర్శించి చేతులు దులుపుకుని వెళ్లారు

పచ్చని పాలమూరు మీద రేవంత్ రెడ్డి పగబట్టాడు .. జూరాలలో 9 టీఎంసీల సాగునీళ్లు ఉన్నా రైతులకు ఇవ్వకుండా వేధించారు. తాగునీళ్ల పేరుతో రైతుల పొలాలు ఎండబెడితే రైతులే స్వయంగా నీళ్లు వదులుకున్నారు. ప్రస్తుతం పంటలు చివరి దశకు వచ్చాయనీ

తెలంగాణ మంత్రులను కర్ణాటక నుండి నీళ్లు విడుదల చేయాలని పంపించారు. వాళ్లు వెళ్లి వచ్చినా ఒక్కచుక్క నీరు కర్ణాటక వదిలింది లేదు. కర్ణాటకలో 17 లక్షల ఎకరాలలో వరి సాగు చేశారు. కిందకు నీళ్లు వస్తాయి అని చెప్పినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు.

కర్ణాటక నుండి నీళ్లు విడుదల చేయాలని ప్రభుత్వం కనీసం ఒక్క లేఖ కూడా రాయలేదు. వచ్చిన నీళ్లను ఎలా వినియోగించుకోవాలో ఈ ప్రభుత్వానికి ప్రణాళిక, చిత్తశుద్ధి లేదు. అని ఆరోపించారు

జూరాల దిగువకు ఈ ఏడాది 245 టీఎంసీలు నీళ్లు వచ్చాయి అని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇందులో శ్రీశైలం నుండి అధికారికంగా 75 టీఎంసీలు, అనధికారికంగా 20 టీఎంసీలు ఏపీ తరలించుకుపోయింది. గత 45 రోజులుగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పంపులు నడిపితే నార్లాపూర్, ఏదుల, వట్టెం రిజర్వాయర్లు నింపుకునే అవకాశం ఉండేది. దాంతో భూగర్భజలాలు పెరిగేవి.

కేవలం మూడు వంతెనల వద్ద మట్టి తీస్తే సాగునీరు తరలించే అవకాశం ఉండేది. అఖిలపక్ష సమావేశంలో ఈ విషయం చెబితే నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పట్టించుకోలేదు

రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కాలువల టెండర్లను రద్దు చేశారన్నారు

కొండగల్ అభివృద్ధి మీద ఈర్ష పడుతున్నారు అని రేవంత్ అంటున్నాడు. ఈ విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు తప్ప మాకెవ్వరికీ ఈర్షలేదు

దాంతో పాటు కొన్ని కోట్లు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు ఖర్చు చేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు అందేది కదా. కొండగల్ ఎత్తిపోతల ద్వారా సాగునీళ్లు వచ్చేది ఎన్నడో కానీ ఇప్పటికే రావాల్సిన సాగునీటిని రాకుండా చేశారు

10, 15 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తే మరో 15 లక్షల మందికి ఉపాధి లభించేది. కాళేశ్వరం మీద పగబట్టావు మరి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను నిలపడానికి కారణం ఏంటి ? కాళేశ్వరంలో మూడు పిల్లర్లను సరిచేయడానికి మూడేళ్లుగా అడుగు ముందుకు పడడం లేదు. ఇప్పటికైనా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పంపులను ఆన్ చేసి నీళ్లను ఎత్తిపోయాలన్నారు

నీళ్లు లేవు. కరవు వచ్చింది అని చెప్పడానికి సీఎం రేవంత్ రెడ్డినే కావాలా. తన ఉన్మాద భాషను మార్చుకోవాలి. కేసీఆర్, కేటీఆర్ నీకు పోటీనే కానప్పుడు ప్రతిరోజూ వారి గురించి ఎందుకు మాట్లాడుతున్నావు. ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుండి అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా అవే ఆరోపణలు చేస్తున్నారు. మీరు చెబుతున్నది అబద్దాలు అని ప్రజలకు అర్థం అయింది. కానీ మీరు ఇంకా ప్రజలు నమ్ముతారన్న భ్రమల్లో ఉన్నారు అని పేర్కొన్నారు

రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతూ ద్వేషించే వాళ్లని ప్రేమిస్తా అని తిరుగుతున్నాడు. రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్న వాళ్లని ద్వేషిస్తూ తిరుగుతున్నాడు. ఈయన నఫ్రత్ చూసేనా కాంగ్రెస్ పెద్దలు కనీసం జన్మదిన శుభాకాంక్షలు చెప్పలేదా

ఎల్ నినో నేపథ్యంలోనే జాతీయ, అంతర్జాతీయ సంస్థలు చర్యలు తీసుకోవాలని ఏడెనిమిది నెలలుగా సూచనలు చేస్తున్నాయి. తెలివైన ప్రభుత్వం ప్రజలకు ధైర్యం చెబుతూనే మరోవైపు నిర్దిష్ట కార్యాచరణ చేయాలి. ఎనిమిది నెలల తర్వాత అఖిలపక్ష సమావేశం పెట్టి అందులో వచ్చిన సూచనలను ఒక్కటీ అమలు చేయలేదు

24.40 లక్షల ఎకరాలలో పంటలు ఎండిపోయాయని ప్రభుత్వమే చెప్పింది. వాస్తవంగా ఇది 30 లక్షల వరకు ఉంటుంది. ప్రభుత్వం చెప్పిన ప్రకారం అయినా ఈ 24.40 లక్షల ఎకరాలలో నష్టపోయిన రైతంగానికి ప్రభుత్వం పరిహారం ఇస్తుందా ? ఇవ్వదా ? ప్రకటించాలి. కేసీఆర్ హయాంలో పంటలు దెబ్బతింటే నిబంధనలు అనుమతించకున్నా ఎకరాకు రూ.10 వేలు అందజేశాం. గుర్తు చేశారు

కొడంగల్ లో రైతుసభ అని పెట్టి ఎండిన పంటలకు ఏం ఇస్తారో ఎందుకు చెప్పలేదు ? యాసంగి రైతుబంధు గురించి ఎందుకు చెప్పలేదు ? రైతుబీమా గురించి ఎందుకు చెప్పలేదు ? ఆగస్టు 14తో రైతుబీమా ముగిసింది కదా .. మరి ఆ తర్వాత చనిపోయిన రైతు కుటుంబాలకు ఏం ఇస్తారు ? ఇందిరమ్మ బీమా ఎప్పటి నుండి అమలులోకి వస్తుంది ? ఈ విషయాలు చెబుతావని రైతులు ఎదురుచూస్తే కేసీఆర్ మీద విమర్శలు చేయడం ఏంటి ?

వరసబెట్టి హామీలు ఇవ్వడం తప్ప అమలు చేసిన ఘనకార్యం ఏమీ లేదు. ఉస్మానియాకు వెళ్లి వెయ్యి కోట్లు అని హామీ ఇచ్చాడు. ఏడాది దాటినా ఇప్పటి వరకు దిక్కు లేదు. రేవంత్ విద్యను పెళ్లి చేసుకున్నాడు అని చెప్పిన ఆచార్యులు ముక్కున వేలేసుకున్నారు. స్వభజన, పరభజన, పరస్పర భజన చాలా ముందుకు వెళ్లింది. మరి వెయ్యికోట్లు ఎక్కడికి పోయాయి ?

కళ్యాణ లక్ష్మి, తులంబంగారం, స్కూటీ, విద్యార్థుల పారితోషికాలు ఎక్కడికి పోయాయి ? దేశంలో అత్యంత విఫల సర్కార్ రేవంత్ రెడ్డి సర్కార్అని తెలిపారు

సీఎం స్థాయి వ్యక్తి గడ్డం, మీసాల గురించి మాట్లాడతాడా ? కేటీఆర్ గడ్డాలు, మీసాలు రేవంత్ రెడ్డికి దేనికి అడ్డం వచ్చాయి ? దేశంలో గడ్డం పెంచుకున్నది మొదట రేవంత్ రెడ్డేనా ? గడ్డం పెంచుకున్న వారిలో పోటీకి పెడితే రేవంత్ రెడ్డికి అందాల పోటీకి వచ్చినవా ? వ్యక్తిగత ఆహార్యం గురించే దిగజారుడు స్థాయి ఏంటి ?

ఎవరి స్థాయి, పరిపాలన, ప్రతిభ ఏంటో తీర్పు ఇవ్వాల్సింది ప్రజలు. రెండేళ్ల తరువాత ప్రజలు తీర్పు ఇస్తారు. అని

నువ్వు ఏం చేసినా కేటీఆర్ రేవంత్ రెడ్డి కాలేడు అంటున్నావు. కేటీఆర్ పొరపాటున కూడా రేవంత్ రెడ్డి కాడు. కేటీఆర్ కేటీఆరే. ఎవరి దక్షత, అవగాహన వారికి ఉంటది. రేవంత్ రాక్షస భాష మార్చుకుంటే బాగుంటుందనీ

కొడంగల్ లో రేవంత్ రెడ్డికి ప్రజల్లో అంత అభిమానం ఉంటే పది నియోజకవర్గాల నుండి ప్రజలను ఎందుకు తరలించుకు తీసుకుపోయారు ? మహిళాసంఘాలను, రైతులను అధికారులకు టార్గెట్లు పెట్టి తరలించింది వాస్తవం కాదా ?

పాలమూరు పనులు పూర్తి చేసి సాగునీళ్లు అందించి ఉంటే ప్రజల్లో ఆదరణ ఉండేది. కేసీఆర్ మీద కక్షతో పనులు నిలిపివేశారు. కొడంగల్ ప్రజలకు జరిగిన తక్షణ లాభం ఏంటి ? కొడంగల్ లో పనులు చేస్తున్నది అంతా ఆంధ్రా కాంట్రాక్టర్లే. అక్కడ కాంగ్రెస్ నాయకులను అడిగినా ఈ విషయం చెబుతారు.

రాబోయే రెండేళ్ల తరువాత కాంగ్రెస్ పాలనకు ప్రజలే మార్కులు వేస్తారు. ఆ లోపు రేవంత్ రెడ్డి తన భాష మార్చుకుంటే బాగుంటుంది. అని తెలిపారు

మాజీమంత్రి వి .శ్రీనివాస్ గౌడ్

గతంలో గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటకు నిధులన్నీ తీసుకుపోతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు... ఇపుడు ఏం చేస్తున్నారు?

పాలమూరు జిల్లాకు ఏడాదికి 20 వేల కోట్లు ఇస్తామన్నారు... మూడేళ్లు అయింది 60వేల కోట్లు కాదు ఆరు కోట్లు అయినా వచ్చాయా?

పాలమూరుకు దగా చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి చెందిన మూడు ప్రాజెక్టులు డీపీఆర్ లు వెనక్కు వచ్చాయి

కృష్ణా నుంచి కనీసం 30 టీఎంసీలు కూడా ఎత్తిపోయలేదు?

ఏపీ నీళ్లు తీసుకుపోతున్నా పట్టించుకోకుండా పాలమూరుపై కక్ష గట్టింది కాంగ్రెస్ మాత్రమే

300 మీటర్ల మేర మరమ్మత్తులు చేస్తే... 60 టీఎంసీలు నింపే అవకాశం ఉన్నా చేయలేదన్నారు

పదేళ్లలో పాలమూరు జిల్లా ఇతర రాష్ట్రాల వారికి ఉపాధి కల్పిస్తే... మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇపుడు మళ్లీ ఇక్కడి వారు వలస బాట పడుతున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క కొత్త పని అయినా అయిందా?

ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం ఇస్తే మాత్రమే రిపోతుందా? ఉద్యోగులు పీఆర్సీ, డీఏలు ఇస్తామన్నందుకు ఓట్లు వేశారన్నారు

కేసీఆర్ అప్పులు చేశారని పదేపదే అంటున్నారు... ఆ డబ్బుతో ప్రాజెక్టులు కట్టారు, రోడ్లు వేశారు, ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు

రైతుల ఆత్మహత్యలు, అన్నీ ఎగ్గొట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నంబర్ వన్

చేయాల్సిన పనులు చేయకుండా కేసీఆర్ ను నిందించడం అంటే ప్రజలు అంగీకరించరు

కాంగ్రెస్ అంటేనే పచ్చి అబద్దాల కోరు

పాలమూరు జిల్లా కలకలలాడాలన్నా, రైతు రాజు కావాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని పేర్కొన్నారు

(ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, కొప్పుల మహేష్ రెడ్డి, మాజీ శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు)

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల నిర్వహణను పరిశీలించిన జలమండలి జేఎండీ మయాంక్ మిట్టల్



హైదరాబాద్ నవంబర్ 10 జన తెలంగాణ

ముల్లకత్వ చెరువు ఎస్టీపీ, గ్రీన్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ తనిఖీ

శుద్ధి చేసిన నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశంలి

ఎయిర్ టెక్ మిషన్లలో తాగునీటికి బదులుగా శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచన

జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (జేఎండీ) మయాంక్ మిట్టల్ మంగళవారం ముల్లకత్వ చెరువు మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని (ఎస్టీపీ) సందర్శించి, గ్రీన్ వాటర్ ట్యాంకర్ల కార్యకలాపాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్టీపీలో ఏర్పాటు చేసిన గ్రీన్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. శుద్ధి చేసిన నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఫిల్లింగ్ స్టేషన్‌ను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దశలో నీటి నాణ్యతను నిర్ధారించుకోవాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.

ముఖ్యంగా జలమండలి పరిధిలో వినియోగిస్తున్న ఎయిర్ టెక్ మిషన్లలో తాగునీటికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని ఉపయోగించేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా నిర్మాణ పనులు, ఉద్యానవనాల నిర్వహణ, రోడ్ల శుభ్రత తదితర తాగేతర అవసరాలకు శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. తద్వారా విలువైన తాగునీటిని ఆదా చేయాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జలమండలి సైబరాబాద్ ఈడి సంతోష్, ఎస్టీపీ సీజియం పద్మజాతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ వారధి -- సైబరాబాద్ పోలీసు సిబ్బంది కుటుంబాలకు నైపుణ్యాభివృద్ధి ద్వారా కొత్త అవకాశాలు

సైబరాబాద్, నవంబర్ 10 జన తెలంగాణ



సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రమేష్ గారి ఆధ్వర్యంలో, పోలీసు సిబ్బంది, వారి పిల్లలు మరియు జీవిత భాగస్వాములకు కొత్త నైపుణ్యాలు నేర్చుకుని, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు 'సంక్షేమ వారధి' అనే ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పోలీసు సిబ్బంది నిరంతరం ప్రజల భద్రత కోసం విధులు నిర్వహిస్తూ ఎంతో సమయం, శ్రమను వెచ్చిస్తుంటారు. వారి సేవలను గుర్తిస్తూ, వారి పిల్లలు మరియు జీవిత భాగస్వాములకు కూడా మంచి భవిష్యత్తు కోసం అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునే అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

ఈ కార్యక్రమం ద్వారా వివిధ సాంకేతిక, వృత్తి విద్యా మరియు ఉపాధికి ఉపయోగపడే రంగాల్లో శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ ద్వారా ఉద్యోగాలు పొందడం, స్వయం ఉపాధి ప్రారంభించడం లేదా తమ ఆసక్తికి అనుగుణంగా మంచి కెరీర్‌ను నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుంది.

సంక్షేమ వారధి కార్యక్రమంలో అందించే కోర్సులు:

1. కంప్యూటర్ బేసిక్స్ మరియు మీ ూటటఅఎవ
2. ూ× టూల్స్ -- డాక్యుమెంట్ల తయారీ, డేటా సేకరణ విశ్లేషణ
3. జజుఎ రిపేరింగ్
4. వెల్డింగ్
5. సోలార్ టెక్నాలజీ
6. డ్రోన్ టెక్నీషియన్ శిక్షణ
7. 3ణ ప్రింటింగ్
8. ఎలక్ట్రిక్ వెహికల్ (జుఎ) టెక్నాలజీ
9. జచీజ మరియు సంబంధిత సాఫ్ట్‌వేర్
10. కంప్యూటర్ హార్డ్‌వేర్
11. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (×శీ)
12. మొబైల్ రిపేరింగ్
13. సెమీకండక్టర్ టెక్నాలజీ
14. ఇండస్ట్రియల్ ఆటోమేషన్
15. కాస్మటాలజీ
16. ఫ్యాషన్ డిజైనింగ్
17. స్కిల్ ఇండియా / ూవీజూవీ కార్యక్రమాలు

ఈ కోర్సులకు సంబంధిచిన పూర్తి వివరాలు, శిక్షణ విధానం మరియు ఇతర అంశాలను తెలియజేయడానికి 2026 నవంబర్ 11న అవగాహన కార్యక్రమం (ూతీఅవఱ్ఝఅశీఅ ూతీశీస్త్రఝీఎఎవ) నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం అనంతరం శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి.

'సంక్షేమ వారధి' ద్వారా పోలీసు సిబ్బంది పిల్లలు మరియు జీవిత భాగస్వాములు తమ ఆసక్తికి అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకుని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు సైబరాబాద్ పోలీస్ శాఖ మంచి అవకాశాన్ని కల్పిస్తోంది.

ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేసే పోలీసు సిబ్బంది సంక్షేమంతో పాటు, వారి పిల్లలు మరియు జీవిత భాగస్వాముల అభివృద్ధి, భవిష్యత్తుకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలనే సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రమేష్ గారి ఆలోచనకు ఈ కార్యక్రమం నిదర్శనం.

ు+=జుణజూ కార్యకలాపాలపై ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్ గారి సమీక్ష

పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

సంస్థ పనితీరు, అమలవుతున్న పథకాల పురోగతిని వివరించిన వైస్ చైర్మన్ అండ్ ఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

హైదరాబాద్ నవంబర్ 10 జన తెలంగాణ



రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఐఏఎస్ గారి కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (ు+=జుణ-జూ) కార్యకలాపాలపై పరిచయ, సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ు+=జుణజూ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ు+ూాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ సంస్థ విధులు, పరిపాలనా కార్యకలాపాలు, అమలు చేస్తున్న వివిధ పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ప్రధానంగా మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం, పీఎం సూర్య ఘర్ పథకం, పీఎం-కుసుమ్ పథకం, ఇంధన పొదుపు కార్యక్రమాలు, పునరుత్పాదక ఇంధన విద్యుత్ కొనుగోళ్లలో సాధించిన పురోగతి, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలను ప్రజెంటేషన్‌లో వివరించారు.రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ు+=జుణజూ చేపడుతున్న కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరు, కొనసాగుతున్న ప్రాజెక్టుల స్థితిగతులు, సంస్థ భవిష్యత్ ప్రణాళికలపై సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో ు+=జుణజూ జనరల్ మేనేజర్ శ్రీ జి.ఎస్.వి. ప్రసాద్, మేనేజర్ (ఫైనాన్స్) శ్రీ శ్రీనివాస్ రెడ్డి, ఖూవీ+ కన్సల్టెంట్ శ్రీ వెంకట్, ు+=జుణజూ కన్సల్టెంట్ శ్రీ కిరణ్ కుమార్, శ్రీ సూర్య తదితరులు పాల్గొన్నారు..

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 11, 2026

మహిళలు, చిన్నారులకు అండగా గచ్చిబౌలి భరోసా కేంద్రం

డీజీపీ సీవీ ఆనంద్ చేతుల మీదుగా ప్రారంభం.. బాధితులకు సత్వర సేవలే లక్ష్యం



శేరిలింగంపల్లి:మహిళలు, చిన్నారుల రక్షణకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరో కీలక అడుగు పడింది. గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం పక్కన, హెచ్‌పీ పెట్రోల్ పంప్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని మంగళవారం తెలంగాణ డీజీపీ, హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్ సీవీ ఆనంద్ ప్రారంభించారు. నేరాలకు గురైన మహిళలు, చిన్నారులు తమ సమస్యలను ధైర్యంగా చెప్పుకునేలా స్నేహపూర్వక వాతావరణంలో కౌన్సెలింగ్, వైద్య సహాయం, న్యాయ సహకారం వంటి సేవలను ఒకే వేదిక నుంచి అందించడమే ఈ కేంద్రం లక్ష్యం. పోలీస్ స్టేషన్‌కు వెళ్లేందుకు భయపడే చిన్నారులు, బాలికలకు అనుకూల వాతావరణంలో సేవలు అందించి, కేసుల దర్యాప్తు, న్యాయ ప్రక్రియలో అండగా నిలవడమే భరోసా కేంద్రం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూముల రీ-సర్వేను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

: కోటగిరి తహసీల్దార్ గంగాధర్



కోటగిరి: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న భూముల రీ-సర్వేను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోటగిరి తహసీల్దార్ గంగాధర్ సూచించారు. కోటగిరి మండల కేంద్రంతో పాటు యాద్గార్‌పూర్ గ్రామంలో రీ-సర్వేపై ప్రజలకు ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసులు పాల్గొని రీ-సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సర్వే ద్వారా ప్రతి గ్రామంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, కోటగిరి మండలంలోని 12 గ్రామాలు మొదటి దశ ఫ్రీ సర్వేకు ఎంపిక కావడం గొప్ప విషయమన్నారు.
ఇప్పుడు సర్వే నంబర్ మొత్తాన్నే కాకుండా అందులోని అంతర్భాగాలను సైతం సర్వే చేసి హద్దులు చూపిస్తారని, రోవర్ ద్వారా అక్షాంశాలు, రేఖాంశాలతో ఖచ్చితమైన హద్దులు నిర్ణయిస్తారని తెలిపారు. సర్వే అధికారులు గ్రామానికి వచ్చినప్పుడు రైతులు తప్పక సమయం ఇచ్చి సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్, యాద్గార్‌పూర్ సర్పంచ్ గౌస్, డీఐలు శశికుమార్, జగన్నాథం, దత్తు, సర్వేయర్లు ప్రథమ్ కుమార్, ఆర్ఐ సునీల్, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, బీజేపీ మండల అధ్యక్షుడు ఏముల నవీన్ తదితరులు పాల్గొన్నారు.చ

బ్లడ్ క్యాన్సర్ చిన్నారికి రక్తదానంతో అండగా సురేష్ ఇడపాక



ఉప్పల్: బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారి కత్తి ఐరా (సమేరా)కు అండగా సామాజిక కార్యకర్త, జర్నలిస్టు సురేష్ ఇడపాక రక్తదానం చేశారు. లక్డీకాపూల్‌లోని ఎం.ఎన్.జే. క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి కోసం మంగళవారం బర్మత్‌పురాలోని జాగృతి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. ఆయనకు ఇది 22వ సారి రక్తదానం కావడం విశేషం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నప్పుడు అందించే ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణానికి జీవన భరోసా అని, రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, దాతలే ముందుకు రావాలన్నారు. చిన్నారి ఐరా త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్‌పై అనుచిత వ్యాఖ్యలు: న్లహప్స్ జిల్లా నాయకుల హెచ్చరిక



గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్‌ను కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన మహాపతి అరుణ్ కుమార్ తీరును నంగారభేరి లంబాడా హక్కుల పోరాట సమితి (న్లహప్స్)జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు. జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు ధారావత్ గణేష్ నాయక్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బాణోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. స్వార్థ రాజకీయాల కోసం గిరిజన ఉప కులాల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని, ఎస్టీ జాబితాలోని ఉప కులాలన్నీ అన్నదమ్ముల్లా కలిసి ఉన్నాయని, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో గిరిజన ఐక్యత దెబ్బతింటుందని అన్నారు.
భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని, తగిన గుణపాఠం చెబుతామని, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ శ్రీరామ్ నాయక్, ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్, ముఖ్య సలహాదారుడు బాదావత్ రామ్ నాయక్ పాల్గొన్నారు.

కోదాడ: హైవేపై ప్రమాదకరంగా వాహనాల పార్కింగ్!

కోదాడ జాతీయ రహదారి 65 పై వాహనాలు ప్రమాదకరంగా నిలుస్తున్నాయి. కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురం క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం కోదాడ బైపాస్ ఫ్లై ఓవర్ కింద వాహనాలను ఇష్టానుసారం నిలిపివేస్తున్నారు. పక్కనే పార్కింగ్ బే వాహనాలను అక్కడ నిలపకుండా ఫ్లై ఓవర్ కింద నిలపడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. దీంతో ఖమ్మం, కోదాడ, విజయవాడ వైపు వెళ్లే ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు



ఎంఎస్ఎఫ్‌ను సంస్థాగతంగా బలోపేతం చేసుకుందాం



వలిగొండ :మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక మార్స్ వలిగొండ మండల కమిటీ అధ్యక్షులు కందుల నరేష్ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథి దుబ్బ రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏ ఉద్యమం విజయం సాధించినా దాని వెనుక విద్యార్థి శక్తి ఉందని, ఎస్సీ వర్గీకరణ పోరాట విజయంలో మాదిగ విద్యార్థులు అద్వితీయ పాత్ర పోషించారని అన్నారు. దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు, కుల, మత, లింగ వివక్షత కొనసాగుతున్నాయని, వాటి నిర్మూలన కోసం మహనీయుల బాటలో భవిష్యత్ ఉద్యమానికి మంద కృష్ణ మాదిగ శ్రీకారం చుడతారని అన్నారు.
ఎన్నికైన ఎంఎస్ఎఫ్ వలిగొండ మండల కమిటీ:
గౌరవ అధ్యక్షులు: నల్ల మచ్చగిరి, అధ్యక్షులు: దేశపాక మణిప్రసాద్ మాదిగ, ఉపాధ్యక్షులు: కాడిగళ్ల అరుణ్, ప్రధాన కార్యదర్శి: ఇంజమ్మరి రామ్ చరణ్, కార్యదర్శి: కడమంచి కార్తీక్, ఎంఎస్‌యూ అధ్యక్షులు: వివేక్ మాలగర్స్ విభాగం: అధ్యక్షులు: ఎడవెల్లి రశ్మిత, ఉపాధ్యక్షులు: నల్ల ఇందు, ప్రధాన కార్యదర్శి: ఆనగళ్ల మనీషా, కార్యదర్శి: వెంకటగల్లారిక్ ఎన్నుకోవడం జరిగింది.

బోధన్ మున్సిపాలిటీ ఆర్.టి.ఐ నిర్లక్ష్యంపై రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించిన జునైద్ అహ్మద్ ఖలీల్



బోధన్ మున్సిపాలిటీకి సంబంధించిన ప్రజా సమస్యలు, పరిపాలనా వ్యవహారాలపై ఆర్.టి.ఐ కింద దాఖలు చేసిన దరఖాస్తులకు అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడం, సమాధానాల్లో తీవ్ర జాప్యం చేయడంపై ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు జునైద్ అహ్మద్ ఖలీల్ హైదరాబాద్‌లోని రాష్ట్ర సమాచార కమిషన్‌లో రెండో అప్పీల్ దాఖలు చేశారు.సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కని, కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులో పారదర్శకంగా అందించడం అధికారుల బాధ్యతని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై కమిషన్ తగిన చర్యలు తీసుకుని, సమాచారం అందించేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నిస్తూనే ఉంటానని, సమాచార హక్కు కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

మహిళలు, విద్యార్థినుల భద్రతపై షీ టీం అవగాహన కార్యక్రమం



తొర్రూర్ :మహిళలు, బాలికల భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని తొర్రూరు సబ్ డివిజన్ షీ టీం సభ్యులు స్వాతి, కుమారస్వామి సూచించారు. మహిళల భద్రత, రక్షణపై అవగాహన కార్యక్రమంలో భాగంగా తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్టాండ్లు, కళాశాలలు, షాపింగ్ మాల్స్, రద్దీగా ఉండే రహదారులు, కూడళ్ల వద్ద మహిళలు, ముఖ్యంగా విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఈవ్‌టీజింగ్, ఇతర వేధింపుల గురించి వివరించారు. మంచి స్పర్శకు, చెడు స్పర్శకు మధ్య ఉన్న తేడాలను విద్యార్థులకు తెలియజేశారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు గురిచేసినా భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేయాలని, అలాగే టీ సేఫ్ యాప్ ద్వారా షీ టీంకు ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఉపాధ్యాయులు సరిత, సునీత, ప్రవీణ్‌కుమార్, శిరీష, సతీష్, ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ ఝాన్సీతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కారేపల్లి నూతన ఎస్సై రమేష్‌కు ఘన సన్మానం



సింగరేణి మండలం కారేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వి. రమేష్‌ను సింగరేణి మండల ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గాదెపాడుగ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో భజ్య తండా సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు, అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్, బోటి తండా సర్పంచ్ బాదావత్ మంగీలాల్, గాదెపాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్ రెడ్డి, సటు నాగేశ్వరరావు నూతన ఎస్సై వి. రమేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం ఎస్సై రమేష్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకుప్రజాప్రతినిధుల తరఫున పూర్తి సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ మరింత చొరవ చూపాలని ఆకాంక్షించారు. నూతన ఎస్సై రమేష్ బాధ్యతల స్వీకారంతో కారేపల్లి మండలంలోశాంతిభద్రతలు మరింత పటిష్టంగా ఉండాలని ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎం ఎస్ ఎఫ్ కళాశాల కమిటీ ఎన్నిక



తొర్రూరు మండల ఎం.ఆర్.పి.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎఫ్ కళాశాల కమిటీ ఎన్నిక
ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కళాశాల కమిటీ
తొర్రూరు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర వొకేషనల్ జూనియర్ కళాశాలలో మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ కళాశాల కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మ్సప్ కళాశాల కమిటీ అధ్యక్షుడిగా మిడతపల్లి వరుణ్ మాదిగ అధికార ప్రతినిధిగా లంజేపెల్లి రాము మాదిగ ప్రధానకార్యదర్శిగా ఎడవెల్లి భవాని మాదిగ ఉపాధ్యక్షురాలిగా మంకాల సౌమ్య మాదిగ కార్యదర్శిగా ఈదురు శ్రీనిధి మాదిగ ఈ కార్యక్రమంలో మార్స్ మహబూబాబాద్ జిల్లా నాయకులు మంద యాకమల్లు మాదిగ, మార్స్ తొర్రూరు మండల అధ్యక్షుడు పందుల విజయ్ మాదిగ, అధికార ప్రతినిధి గూడెల్లి మధు మాదిగ, ఉపాధ్యక్షుడు ఘనపురం హరీష్ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి హక్కుల సాధనకు మ్సప్ నాయకులు కృషి చేయాలని సూచించారు.

తెలంగాణ ప్రభుత్వ మండల స్థాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయం: ప్రతి సోమవారము ఉ॥ 10-00 గం॥ నుండి

జరుగుతున్నారని ప్రజావాణిలో ఫిర్యాదు



కోటగిరి :మండల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఒక ఫి ర్యాదు రాగా పోతంగల్ రైతువేదికలో నిర్వహిం చిన ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు వచ్చాయి. కోటగిరి మండల కేంద్రంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఉల్లంఘిస్తూ అక్రమ ఆక్రమణలకు ప్రజాప్రతిని ధులు అండగా నిలుస్తున్నారని ఫిర్యాదు చేశా రు. కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ ఆ స్థలంలో ఆక్రమణలు జరుగుతున్నాయని వెంటనే అడ్డుకోవాలని అధికారులను కోరారు. ఆక్రమణలు అడ్డుకోవాల్సిన ప్రజాప్రతినిదులే వారికి అండగా నిలుస్తున్నారని ఫిర్యాదులోపేర్కొన్నారు.ఈ

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

మంచిర్యా జిల్లాలో బ్యాంకింగ్ సేవలను విస్తరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణ సదుపాయాలు కల్పించాలి,

రైతులకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





జిల్లాలో బ్యాంకింగ్ సేవలను విస్తరించి, బ్యాంకింగ్ సదుపాయాలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు ఆర్థిక సేవలను చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ నటరాజ్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి.ఓ శ్రీనివాస్ వెన్న, నాబార్డ్ డి.డి.ఎం. వీరభద్రుడు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రితేష్, ఎ.డి.సి.సి. సి.ఈ.ఓ. విశ్వేశ్వర్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా తలసరి ఆదాయం, పారిశ్రామిక రంగం, మైనింగ్ వంటి రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. బ్యాంకింగ్ సదుపాయాలు తక్కువగా ఉన్న ప్రాంతాలు, బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని ప్రాంతాలు, ప్రత్యేకించి పి.వి.టి.జి. జనాభా నివసించే ప్రాంతాలలో ఆర్థిక సమ్మిళితాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ క్రమంలో గుర్తించిన 135 ప్రాంతాలతో పాటు మరో 400కు పైగా ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవల విస్తరణకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు ప్రైవేట్ రంగ బ్యాంకులు ఆర్థిక సమ్మిళిత బాధ్యతను స్వీకరించి సేవలను విస్తరించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగం నష్టపోయే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను కల్పించే అనుబంధ వ్యవసాయ రంగ కార్యకలాపాలను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు మరింత అండగా బ్యాంకింగ్ సేవలు అందించాలని, కరువు పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ, అనుబంధ దీర్ఘకాలిక రుణాలను రీ షెడ్యూల్ చేసి రైతులకు అందించాలని, అవసరం ఉన్న రైతులకు అర్హతలను పరిశీలించి అదనపు రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు, ఇతర స్వల్పకాలిక రుణాలకు అర్హత కలిగిన రైతుల దరఖాస్తులను సానుకూల దృక్పథంతో పరిశీలించి రుణ సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కరువు పరిస్థితుల కారణంగా రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఆర్.బి.ఐ, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ, సంబంధిత బ్యాంకుల మార్గదర్శకాల ప్రకారం స్వల్పకాలిక పంట రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా పునర్వ్యవస్థీకరించే చర్యలు చేపట్టాలని సూచించారు. తద్వారా రైతులకు రుణ చెల్లింపులలో వెసులుబాటు కలిగి, తిరిగి ఆర్థికంగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రుణాల చెల్లింపులు, రీపేమెంట్ తదితర అంశాలలో సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత బ్యాంకర్లు, సెర్ప్, మెప్మా సిబ్బంది సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రుణాల వసూళ్లు, ఇతర సమస్యల విషయంలో ఇబ్బందులు ఎదురైతే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సహకారం అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బ్యాంకులు ఆర్థికంగా ఆరోగ్యకరంగా ఉండటంతో పాటు, మంచి క్రెడిట్ చరిత్ర కలిగిన వ్యక్తులు, కష్టపడి పనిచేసి వ్యాపారాలను అభివృద్ధి చేసుకునే సామర్థ్యం ఉన్న సంస్థలకు రుణాలు అందించాలని సూచించారు. రుణ దరఖాస్తులను తిరస్కరించే సందర్భంలో స్పష్టమైన కారణాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, తిరస్కరణకు గల కారణాలు తెలియజేస్తే వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యా రుణాలు, ఇతర అవసరాల కోసం రుణాలు కోరే విద్యార్థులు, అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వ విధానాలు, నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వృత్తి విద్యా కోర్సులు అభ్యసించాలనుకునే విద్యార్థులకు రుణ సదుపాయాలు కల్పించి వారి భవిష్యత్తుకు తోడ్పడాలని తెలిపారు. బ్యాంకులు తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించడంతో పాటు, వ్యాపార ప్రతినిధుల సేవలను కొనసాగించి మరింత పెంచాలని సూచించారు. బి.సి. కేంద్రాలను మూసివేయకుండా, బ్యాంకింగ్ సదుపాయాలు లేని ప్రాంతాలలో వాటి సంఖ్యను పెంచాలని తెలిపారు. జిల్లాలో కేవలం ఒకటి, రెండు శాఖలతోనే పరిమితమై వ్యాపారాన్ని విస్తరించాలని భావిస్తే ఆశించిన స్థాయిలో అభివృద్ధి సాధ్యం కాదని, గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు బ్యాంకింగ్ సేవలను విస్తరించడం ద్వారా ప్రజలకు ప్రయోజనం కలగడంతో పాటు బ్యాంకులకు డిపాజిట్లు, ఇతర వ్యాపార అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. జిల్లాలోని బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ప్రజలు, రైతులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపార సంస్థలు, ఇతర వర్గాలకు మెరుగైన ఆర్థిక సేవలు అందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు పినపాక విద్యార్థిని ఎంపిక.

- అండర్--17 విభాగంలో ప్రతిభ చాటిన ఎల్జిరెడ్డిపల్లి విద్యార్థిని టి. సుజాత.



గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటుతున్నారు. ఈ క్రమంలో పినపాక మండలం,ఎల్జిరెడ్డిపల్లి ఏజీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని టి. సుజాత అండర్--17 ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.ఈ నెల 12వ తేదీ 2026న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో సుజాత పాల్గొననుందని పాఠశాల పీడీ విజయ తెలిపారు. ఖోఖో క్రీడలో తన ప్రతిభ, పట్టుదలతో ముందుకు సాగిన సుజాత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుజాతను అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని, పాఠశాలతో పాటు పినపాక మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత తప్పనిసరి: సర్పంచ్ సనప అనిత.



రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత పెరిగి భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం, సీతారాంపురం గ్రామ సర్పంచ్ సనప అనిత అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుకునేందుకు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవడం తప్పనిసరని ఆమె సూచించారు.

సీతారాంపురం, పెంటన్నగూడెం గ్రామాల్లో ఇంకుడు గుంతల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షపు నీరు వృథాగా కాలువల్లోకి, రోడ్లపైకి వెళ్లకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవడం వల్ల భూగర్భ జలమట్టం పెరగడంతో పాటు భవిష్యత్తులో తాగునీటి సమస్యలను కొంతవరకు నివారించవచ్చని వివరించారు.

నీటి వనరులను కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రజలు, ఇంటి యజమానులు, యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. నీటి పొదుపు అలవాటుగా మారినప్పుడే భావితరాలకు నీటి భద్రత కల్పించగలమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్పృహ కోల్పోలేదని నిర్లక్ష్యం చేయొద్దు.. మెదడుపై రక్తపు గడ్డ ఒత్తిడి

అత్యవసర శస్త్రచికిత్సతో చింతపల్లి మహిళకు పునర్జన్మ తలకు గాయమైతే రోజుల తర్వాత కూడా తీవ్ర పరిణామాలు





రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైనప్పటికీ స్పృహ కోల్పోకపోవడంతో పెద్దగా ప్రమాదం లేదని భావించిన ఓ మహిళకు, కొంతకాలం తర్వాత మెదడుపై రక్తపు గడ్డ ఒత్తిడి కలిగిస్తున్నట్లు వైద్య పరీక్షల్లో వెల్లడైంది. దీంతో మలక్‌పేట్‌లోని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యవసరంగా మెదడు శస్త్రచికిత్స నిర్వహించి ఆమె ప్రాణాలను కాపాడారు. చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన జల్లాల మల్లమ్మ (49) ఈ ప్రమాదం నుంచి కోలుకుని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు.సెప్టెంబర్ 16న ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చుని ప్రయాణిస్తుండగా మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో మల్లమ్మ తల, ముఖం, కుడి చేతికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఆమె స్పృహలోనే ఉన్నారు. అయితే వైద్య పరీక్షల్లో భాగంగా నిర్వహించిన సీటీ స్కాన్‌లో మెదడుకు ఎడమవైపు ఫ్రంటల్ ప్రాంతంలో రక్తం గడ్డకట్టినట్లు గుర్తించారు. ఈ రక్తపు గడ్డ మెదడుపై తీవ్ర ఒత్తిడి కలిగించడంతో పాటు మెదడును మధ్య రేఖ నుంచి పక్కకు నెట్టినట్లు వైద్యులు గుర్తించారు.

దీంతో పరిస్థితి తీవ్రతను గుర్తించిన సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొట్ల నేతృత్వంలోని వైద్య బృందం సెప్టెంబర్ 17న అత్యవసరంగా శస్త్రచికిత్స నిర్వహించింది. లెఫ్ట్ టెరియోనల్ క్రేనియోటమీ ద్వారా మెదడుపై ఒత్తిడి కలిగిస్తున్న రక్తపు గడ్డను తొలగించారు. అనంతరం పుర్రె ఎముక భాగాన్ని టైటానియం ప్లేట్లు, స్క్రూల సహాయంతో తిరిగి అమర్చారు.

శస్త్రచికిత్స అనంతరం మల్లమ్మ కుడి ఊపిరితిత్తి చుట్టూ గాలి చేరడంతో వైద్యులు ఛాతీలో డ్రెయిన్ అమర్చి చికిత్స అందించారు. పరిస్థితి మెరుగుపడిన తర్వాత డ్రెయిన్‌ను తొలగించారు. అనంతరం నిర్వహించిన సీటీ స్కాన్‌లో మెదడుపై ఒత్తిడి పూర్తిగా తగ్గడంతో పాటు మెదడు మధ్య రేఖ పక్కకు జరగడం కూడా సరిచేయబడినట్లు నిర్ధారించారు. దీంతో సెప్టెంబర్ 22న ఆమెను స్పృహతో, స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. తలకు గాయమైనప్పుడు బాధితులు స్పృహ కోల్పోకపోయినా అంతర్గతంగా మెదడులో రక్తస్రావం లేదా రక్తపు గడ్డ ఏర్పడే ప్రమాదం ఉంటుందని తెలిపారు. కొన్ని సందర్భాల్లో గాయం జరిగిన వెంటనే కాకుండా రోజుల తర్వాత కూడా తీవ్రమైన సమస్యలు బయటపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల తలకు దెబ్బ తగిలినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ద్విచక్ర వాహన ప్రమాదాల నుంచి తలకు తీవ్రమైన గాయాలు కాకుండా ఉండేందుకు వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చునే వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర సూచించారు.

ప్రభుత్వ పాఠశాల నందు నేత్ర వైద్య శిబిరం.

- 135 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు.



విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పినపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 135 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారి దృష్టి సామర్థ్యాన్ని పరిశీలించారు.

పినపాక ఆప్తాల్మిక్ ఆఫీసర్ సంజీవరావు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, ఒక విద్యార్థికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. అవసరమైన వైద్య సలహాలు, తదుపరి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ శిబిరాన్ని పినపాక మండల తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.పాఠశాల స్థాయిలో ఇలాంటి వైద్య శిబిరాల నిర్వహణ విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రారంభ దశలోనే అనారోగ్య సమస్యలను గుర్తించేందుకు దోహదపడుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, నాయబ్ తహసీల్దార్ రమేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యామ్, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది అరుణ్‌బాబు, ప్రవీణ్‌కుమార్, నరసింహ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ మండల సభలో అజెండా కరువు

విలేకరులకు అజెండా ప్రతులు ఇవ్వని అధికారులు.. తూతూమంత్రంగా సమావేశం నిర్వహించారనే విమర్శలు



కడ్తాల్ మండల పరిషత్ కార్యాలయంలో (రైతువేదిక)లో నిర్వహించిన మండల సభ అధికారుల తీరుపై పలు విమర్శలకు తావిచ్చింది. మండల సభకు సంబంధించిన అజెండా ప్రతులను విలేకరులకు అందించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనే కీలక సమావేశానికి సంబంధించిన అంశాలు ముందుగా తెలియజేయకపోవడంతో సభ నిర్వహణ తీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి పనులు, తాగునీరు, పారిశుద్ధ్యం, రేషన్ కార్డులు, రెవెన్యూ, విద్య, వైద్యం తదితర అంశాలపై సమగ్ర చర్చ జరగాల్సి ఉండగా, సమావేశం కేవలం మొక్కుబడిగా సాగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాల్సిన మండల సభలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు బాధ్యతలపై పారదర్శకత అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా సమావేశానికి సంబంధించిన అజెండా, తీర్మానాలు, సమావేశపు మినిట్స్ వంటి సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

సమావేశాల నిర్వహణలో పారదర్శకత, ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండటం ప్రజాస్వామ్య పాలనలో కీలకం ఇకనైనా అధికారులు మండల సభల అజెండా, తీర్మానాలు, సమావేశ వివరాలను ప్రజలకు, మీడియాకు అందుబాటులో ఉంచి జవాబుదారీతనంతో వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి పనులను సమర్థవంతంగా చేపట్టాలి,

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,





జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం సారంగపల్లి, ఆదిలపేట, పొన్నారం గ్రామపంచాయతీల పరిధిలో వి బి జి రామ్ జి పథకం క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. సారంగపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మురుగు కాలువలు, ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోక్ పిట్, సి.సి. వర్క్‌సైట్ పనులు, ఆదిల్ పేట గ్రామపంచాయతీలోని పి.టి. వర్క్‌సైట్‌ను పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలైన ఆసరా పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాల నిర్వహణ తనిఖీ చేశారు. అర్హులైన ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని అవగాహన కల్పించారు. 3 గ్రామపంచాయతీల పరిధిలో పథకంలో భాగంగా చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ రీఛార్జ్ స్ట్రక్చర్లు, బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామాలలోని వి.ఓ. భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నీటి సమస్యల నివారణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. రానున్న రోజులలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు, కరువు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. గ్రామాలలో నీటి వనరుల పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఎ.ఈ.లు., ఉపాధి హామీ ఎ పి ఓ, ఈ.సి., టి.ఎ., పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 11, 2026

నూతనంగా మంచినీటి పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ గాంధీ



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకట పాపయ్య నగర్ కాలనీలో రూ.6 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు జలమండలి అధికారులు వ తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పీ ఏసీపీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో మంగళవారం నాడు వెంకట పాపయ్య నగర్ కాలనీలో రూ.6 లక్షల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

కాలనీలలో గల ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, నిత్యం పొంగుతుండటం వలన కాలనీ వాసులు ,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని వాటిని దృష్టిలో పెట్టుకొని మంచినీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని, అదేవిధంగా

ప్రతి కాలనీ లో స్వచ్ఛమైన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ వాసులకు ప్రజలకు, స్వచ్ఛమైన మంచి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, యు జి డి పైప్ లైన్ మంచి నీటి పైప్ లైన్ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పీఏసీపీ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగా సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి

ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పీఏసీపీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.

అభివృద్ధి/ శంకుస్థాపన చేసిన పనుల వివరాలు

1.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకట పాపయ్య నగర్ కాలనీలో రూ.6 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు

ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు ఈ డి సంతోష్ రెడ్డి ,జి ఎం హరి శంకర్, డి జి ఎం నరేందర్ మేనేజర్ నరేందర్ మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు

ప్రజాసమస్యలని వేంటనే పరిష్కరించాలని అధికారులని ఆదేశించించిన ఏం ఎల్ ఏ మాదవరం కృష్ణారావు



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం నాడు బేగంపేట డివిజన్ పరిధిలోని మాతాజీ నగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ సమస్య కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆయనకు వివరించారు.

దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నూతన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు కలగకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బేగంపేట డివిజన్‌లో దాదాపు 80 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేశామని పేర్కొన్నారు. నూతన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, వాటర్ పైప్‌లైన్లు, మౌలిక సదుపాయాలు, శ్మశాన వాటికలు, పార్కులు తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కుంటుపడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్ , సురేష్, రాజయ్య, శ్రీను, రాజు, గంగారాం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో, పూర్తి వివరాలతో సిద్ధం చేయాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణలో భాగంగా అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో, పూర్తి వివరాలతో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు సంబంధించి ప్రభుత్వ శాఖల వారీగా చేపట్టవలసిన అభివృద్ధి పనులు, నిర్వహణ పనులు, భూసేకరణ, విద్యుత్ ఛార్జీలు, ఇరిగేషన్ తదితర అవసరాలకు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో సిద్ధం చేయాలని తెలిపారు. అన్ని శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపులు, ప్రొవిజన్లకు సంబంధించిన వివరాలను తెలియజేయడంతో పాటు గ్రూపులలో కూడా షేర్ చేయడం జరిగిందని, సంబంధిత అధికారులు మరోసారి సమగ్రంగా పరిశీలించి ఏవైనా అంశాలు చేర్చవలసి ఉన్నా, ప్రతిపాదనలలో తప్పిపోయిన పనులు ఉన్నా వెంటనే వివరాలు సమర్పించాలని తెలిపారు. ప్రతి పనికి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సరైన అంచనాలు రూపొందించాలని, అంచనా వ్యయం కంటే తక్కువ మొత్తంతో ప్రతిపాదనలు పంపించి తరువాత అదనపు నిధుల కోసం ఇబ్బందులు సృష్టించవద్దని సూచించారు. ఇరిగేషన్ శాఖలో ఈ తరహా సమస్యలు తలెత్తుతున్నాయని, భూసేకరణ వంటి పనులకు సంబంధించి భూమి విస్తీర్ణం, ప్రస్తుత మార్కెట్ విలువ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన అంచనాలు రూపొందించాలని తెలిపారు. బడ్జెట్‌లో అవసరమైన ప్రొవిజన్ ఉన్నప్పుడే సంబంధిత పనులకు టోకెన్ జనరేట్ చేసి తదుపరి ప్రక్రియ చేపట్టడం సాధ్యమవుతుందని, కాబట్టి ఏ అంశం కూడా ప్రతిపాదనలలో మిస్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పనులు పూర్తయ్యాక బడ్జెట్‌లో ప్రొవిజన్ లేదని, అవసరమైన అంశం మిస్ అయిందని తెలియజేస్తే సంబంధిత శాఖల నోడల్ అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి గతంలో వచ్చిన విద్యుత్ ఛార్జీలను ప్రాతిపదికగా తీసుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తగిన అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అదనంగా చేర్చవలసిన అంశాలపై సంబంధిత అధికారులు తమ పేరుతో మెమోరాండం సమర్పించి, అవసరమైన ప్రతిపాదనలను జత చేయవచ్చని తెలిపారు. చెన్నూర్ గోదావరి పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా సమీక్షిస్తూ, ఇప్పటికే ఎడమవైపు ఘాట్‌కు మంజూరైన పనులు, మరమ్మతులు, ఇతర సదుపాయాలను పరిశీలించి, కుడివైపు ఘాట్‌కు సంబంధించిన అవసరాలను సమగ్రంగా అంచనా వేయాలని సూచించారు. గతంలో ఆమోదించిన అంచనాలలో పొందుపరిచిన పనులు, మిగిలిన పనుల వివరాలను స్పష్టంగా పరిశీలించాలని తెలిపారు. ఇరిగేషన్ శాఖలో మంచిర్యాల, చెన్నూర్ డివిజన్లకు సంబంధించిన అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని, జిల్లా స్థాయి ఇరిగేషన్ అధికారి 2 డివిజన్ల అధికారులతో సంప్రదించి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ముఖ్యమైన పనుల సమీక్షలకు సంబంధిత శాఖల బాధ్యతాయుతమైన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఘాట్ల భద్రత, పటిష్టతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇప్పటికే ఉన్న నిర్మాణాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మతులు, పటిష్టీకరణ పనులను గుర్తించాలని సూచించారు. పుష్కరాలు ప్రారంభమయ్యే సమయానికి ఘాట్లు సురక్షితంగా, వినియోగానికి అనువుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని పనులు, అవసరాలు, అదనపు ప్రతిపాదనలను మరోసారి పరిశీలించి అవసరమైన సమర్థనతో కూడిన వివరాలను వెంటనే సమర్పించాలని, సంబంధిత పనులన్నింటిపై సమగ్ర సమీక్ష నిర్వహించి ఈ నెల 14వ తేదీలోగా ప్రతిపాదనల ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.

అనంతరం మంచిర్యాల పట్టణంలో బాలాజీ ట్రేడర్స్, రవీందర్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ రఫతుల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. పచ్చి బియ్యం బ్యాగ్ ను 1 వేయి 352 రూపాయలు, బి.పి.టి. స్టీమ్ బియ్యం 1 వేయి 560 రూపాయలు, హెచ్.ఎం.టి. స్టీమ్ రకం బియ్యం బస్తా 1 వేయి 898 రూపాయలు, జైశ్రీరామ్ బియ్యం 2 వేల 28 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ పార్టీల సహకారం అవసరం: తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి.



మండలంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఇప్పటివరకు మండల వ్యాప్తంగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదుకు సంబంధించి 1,336 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించినట్లు వెల్లడించారు. ఓటర్ల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని 736 మంది ఓటర్లకు ఒకటి చొప్పున మొత్తం రెండు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులను అభినందించారు. ఓటు నమోదు చేసుకున్న పట్టభద్రుడు ఓటు వేసేలా ప్రాముఖ్యతను ప్రతి ఒక్క ఓటర్ కు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, బిజెపి, సిపిఎం, సిపిఐ, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

భీమారంలో జ్యూట్, బ్యాగ్స్ తయారీ శిక్షణ కేంద్రం ప్రారంభం,





భీమారం మండల కేంద్రంలో మంగళవారం రోజున రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, ఆధ్వర్యంలో మహిళలకు జ్యూట్ బ్యాగ్స్ తయారీ శిక్షణ కేంద్రాన్ని భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి-పున్నం చంద్ ప్రారంభించారు, ఈ సందర్భంగా భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి-పొన్నం చంద్, మాట్లాడుతూ భీమారం గ్రామంలోని మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్, సంస్థతో మాట్లాడి భీమారం మండల కేంద్రంలో జ్యూట్ బ్యాగ్స్, మఖ్రూమ్ కల్టివేషన్, కుట్టు మిషన్ శిక్షణ, కేంద్రాన్ని ప్రారంభించినట్లు, తమ సొంత నిధులతో భవనాన్ని కిరాయికి తీసుకొని కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వెళుతున్నట్టు, శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలకు భోజనం వసతి ఉంటుందని, అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జ్ ట్రైనర్ రమాదేవి, సంపత్, తదితరులు పాల్గొన్నారు

ఎస్ ఎఫ్ ఐ నూతన కమిటీ ఎన్నిక.



పినపాక మండలంలో ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసు అఖిల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ... విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడానికి ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని తెలిపారు. కళాశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యా సంబంధిత సమస్యలపై విద్యార్థులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా. ఆర్ నాగ వైష్ణవి. కార్యదర్శిగా ఎస్. నేహా రెడ్డి. ఉపాధ్యక్షుడిగా కె.సంజన. సహాయ కార్యదర్శి యస్.జశ్విత ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ... తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, పినపాక మండల్ ప్రెసిడెంట్ అసిఫ్, అరవింద్, కిషోర్, జశ్వంత్, చరణ్, దుర్గా శివతేజ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తీర్పుకు కృతజ్ఞతలు.. గ్రామాల అభివృద్ధికి కూటమిని మరోసారి ఆశీర్వదించండి

పాడేరు నియోజకవర్గ ప్రజలకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ విజ్ఞప్తి



అల్లూరి జిల్లా ఇటీవల నిర్వహించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కొయ్యూరు మండలంలో కూటమి అభ్యర్థులకు మెజారిటీతో విజయాన్ని అందించిన ప్రజలకు, ఓటర్లకు, కూటమి నాయకులు, కార్యకర్తలకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు.త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమి బలపరిచే సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.కొయ్యూరు మండలంతో పాటు యావత్ పాడేరు నియోజకవర్గ ప్రజలు ఐక్యంగా నిలిచి, గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే కూటమి అభ్యర్థులను మరోసారి ఆశీర్వదించాలని ఎం.వి.వి. ప్రసాద్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి మరియు చట్టాలని ఇంప్లిమెంట్ చేయాలి





టీ జి ఎస్ ఆర్ టి సి రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది278వారం

పూలమాలము ఇప్పిచ్చినవారు సి ఎన్ కృష్ణ కండక్టర్ వాణిశ్రీ కండక్టర్ నాగలక్ష్మి కండక్టర్ బి హలో బాల రాజు రమేష్ కండక్టర్ జీవన్ శ్రామిక్ కే రవీందర్ మేకల రాజేందర్ మంత్రి కృష్ణ సుద్దాల సురేష్ ఎం గోపి మరియు వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చును జై భీమ్ జై జై భీమ్ మా తలరాతలు మార్చిన మహనీయునికి పూలమాల వేస్తూ నివాళులు అర్పించిన కార్మికులు

నల్గొండలో మహిళా హోంగార్డు దారుణ హత్య

నల్గొండ (నేరవిభాగం): మహిళా హోంగార్డు దారుణ హత్యకు గురయ్యారు. ఈ సంఘటన నల్గొండ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి డీఎస్పీ శివరామిరెడ్డి వివరాలు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని హెడ్ క్వార్టర్స్‌లో పనిచేస్తున్న హోంగార్డు మహబూబ్ బీ(43)కి గతంలో హోంగార్డుగా పనిచేసిన సతీశ్‌తో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. సతీశ్‌ను కొంత కాలం క్రితం విధుల్లోంచి తొలగించారు. మంగళవారం ఉదయం పిల్లలు పాఠశాలకు వెళ్లిన తర్వాత దంపతుల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో మహబూబ్ బీపై సతీశ్ దాడి చేశాడు. తీవ్ర గాయాలతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న డీఎస్పీ శివరామిరెడ్డితో పాటు సీఐ ఆదిరెడ్డి, రూరల్ ఎస్సై శివప్రసాద్, వన్‌టౌన్ ఎస్సై నాంపల్లి వెంకట్ నారాయణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



అలా జరగడం కూడా మంచిదే... ఎన్నో పాఠాలు నేర్చుకున్నా: సమంత

జీవితంలో అపజయాలే ఎక్కువగా నేర్పిస్తాయన్నారు నటి సమంత తాజాగా ఓ షోలో పాల్గొన్న ఆమె.. వ్యాపారంలో విఫలమైన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఆ ఓటమి తనకు విజయాల కంటే ఎక్కువ పాఠాలు నేర్పిందన్నారు. "నా తొలి వ్యాపార భాగస్వామ్యం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అయితే, మొదటిసారి పెట్టుబడి పెట్టిన వ్యాపారం విఫలమవడం కూడా మంచిదే. ఎందుకంటే, విజయాల కంటే అపజయాలే ఎక్కువ నేర్పిస్తాయి. నా జీవితంలో నేర్చుకున్న పాఠాలన్నీ వైఫల్యాల నుంచి వచ్చినవే. విజయాలు నాకు పెద్దగా ఏమీ నేర్పించలేదు" అని ఆమె చెప్పుకొచ్చారు. ఇదే షోలో వ్యాపార రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపైనా ఆమె మాట్లాడారు. "కొత్తగా ఏదైనా ప్రారంభించాలంటే మహిళల్లో భయం ఎక్కువగా ఉంటుంది. మహిళా పారిశ్రామికవేత్తలతో కలిసి పనిచేయడం నాకు కొత్త అనుభవం. ఇప్పటివరకు నేను దాదాపు 8 నుంచి 10 వ్యాపార సంస్థల్లో పెట్టుబడి పెట్టాను. వాటిలో ఎనిమిది సంస్థలకు మహిళలే వ్యవస్థాపకులుగా ఉండడం సంతోషకరమైన విషయం" అని తెలిపారు. త్వరలో తొలి బిడ్డకు జన్మనివ్వనున్న సమంత.. ప్రస్తుతం 'సెలబ్రిటీ మాస్టర్‌షెఫ్ తమిళం' షోకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.



'డార్క్ చాక్లెట్'లో ఒక మ్యాజిక్ క్రియేట్ చేశాం. సినిమా ప్రేక్షకులకు మెమరబుల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: కర్టెన్ రైజర్ ఈవెంట్‌లో హీరో విశ్వదేవ్ రాచకొండ

జన తెలంగాణ సినిమా

రానా దగ్గుబాటి, స్పిరిట్ మీడియా, వాల్తెయిర్ ప్రొడక్షన్స్‌తో కలిసి 'డార్క్ చాక్లెట్' చిత్రాన్ని ను సగర్వంగా అందిస్తున్నారు. విశ్వదేవ్ రాచకొండ, బిందు మాధవి లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. శశాంక్ శ్రీవాస్తవయ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు ఇప్పటికే మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా నవంబర్ 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ కర్టెన్ రైజర్ ఈవెంట్ నిర్వహించారు.

హీరో విశ్వదేవ్ రాచకొండ మాట్లాడుతూ: అందరికీ నమస్కారం. ఇది ఎంతో ప్యాషన్‌తో చాలా డీటెయిల్డ్‌గా బిల్డ్ చేసిన సినిమా. సినిమా విషయంలో మేము ఇంత ఆనందంగా ఉన్నామంటే, దానిపై మాకున్న నమ్మకమే కారణం. కచ్చితంగా ఒక మంచి సినిమాను తీశాం. ఇక్కడికి వచ్చిన నా ఫ్రెండ్స్ అందరికీ థాంక్యూ. ప్రేక్షకులకు గుర్తుండిపోయే సినిమా ఇది. ఇది ఒక కొత్త సినిమా. ఇప్పటివరకు ఈ సినిమా చూసినవాళ్లు మర్చిపోలేకపోతున్నారు. మళ్లీ మళ్లీ చూడాలనుకుంటున్నారు. మేము కచ్చితంగా ఒక మ్యాజిక్ క్రియేట్ చేశాం. అది మీరు నవంబర్ 13న చూడబోతున్నారు. ఇది రొటీన్ సినిమా కాదు. సినిమా అనే ఫార్మాట్‌కే ఛాలెంజ్ చేసేంత కొత్తగా శశాంక్ ఈ కథను రాశారు. కచ్చితంగా మీరు ఒక కొత్త సినిమాను చూడబోతున్నారు. ఎవరూ ఈ సినిమాను థియేటర్లలో మిస్ అవ్వకూడదని కోరుకుంటున్నాను. ప్రేక్షకులందరికీ ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందని నమ్ముతున్నాను.

డైరెక్టర్ రవికాంత్ మాట్లాడుతూ: టీమ్ అందరికీ అభినందనలు. శశాంక్ కథ చెప్పే విధానం, నటీనటులను ఎంపిక చేసుకునే విధానం చాలా కొత్తగా ఉన్నాయి. విశ్వదేవ్ 35 చేయడం చాలా గర్వంగా ఉంది. శశాంక్ చాలా యూనిక్ టేస్ట్ ఉన్న ఫిల్మ్‌మేకర్. చాలా మంచి కన్విక్ష

రావణుడి పాత్ర... యశ్ ఎన్ని కిలోల కాస్ట్యూమ్స్ ధరించారో తెలుసా?

నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన 'రామాయణ' మిశ్రమ స్పందనలు అందుకున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద మాత్రం దూసుకెళ్తోంది. ముఖ్యంగా రావణుడి పాత్రలో యశ్ నటనకు ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన లుక్ గురించి చిత్ర కాస్ట్యూమ్ డిజైనర్ సానియా సర్ధారియా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ పాత్ర కోసం యశ్ ధరించిన దుస్తులు, ఆభరణాల బరువు ఏకంగా 33 కిలోలు ఉందని ఆమె వెల్లడించారు

"ఈ సినిమాలో యశ్ సాధారణంగా ధరించిన దుస్తులు, ఆభరణాల బరువు 16 నుంచి 20 కిలోల వరకు ఉంటుంది. లంకకు సంబంధించిన రావణుడి లుక్, వివాహ వేడుకల కోసం రూపొందించిన కొన్ని ప్రత్యేక దుస్తుల బరువు మాత్రం





30-33 కిలోల వరకు ఉండేది. ఆయన ధరించిన కిరీటం ఒక్కటే 1.8 కిలోల బరువు ఉంటుంది" అని ఆమె తెలిపారు.

మరోవైపు రావణుడి ఆభరణాల రూపకల్పన గురించి అమ్రపాలి సంస్థ క్రియేటివ్ డైరెక్టర్, సీఈఓ తరంగ్ అరోఢా మాట్లాడారు. రావణుడి లంకను అత్యంత సంపదతో కూడిన రాజ్యంగా చూపించేందుకు ఆభరణాల రూపకల్పనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. రావణుడి వ్యక్తిత్వంలోని భిన్న కోణాలు ప్రతిబింబించేలా ఆభరణాలను రూపొందించినట్లు ఆయన వివరించారు.

ఇక, కలెక్షన్ల విషయానికొస్తే.. 'రామాయణ' ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు రూ.663.90 కోట్ల వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. నవంబర్ 9 (సోమవారం)న భారత్‌లో రూ.107.50 కోట్ల నెట్ వసూళ్లు రాబట్టగా.. దేశీయంగా మొత్తం రూ.346.35 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. తొలి సోమవారం వసూళ్ల విషయంలో 'దంగల్', 'బాహుబలి 2', 'పుష్ప 2' వంటి చిత్రాల రికార్డులను ఈ చిత్రం అధిగమించడం విశేషం.

సూర్య నటనపై మహేశ్‌బాబు ప్రశంసలు.. 'సీన్' తప్పక చూడాల్సిన సినిమా!



తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం 'సీన్'పై టాలీవుడ్ అగ్రకథానాయకుడు మహేశ్‌బాబు ప్రశంసల వర్షం కురిపించారు. సినిమాలో సూర్య నటన అద్భుతంగా ఉందని కొనియాడారు.

"సీన్ సినిమా చూశాను. అద్భుతంగా ఉంది. చాలా కూల్‌గా, తెలివిగా, సరదాగా సాగిపోయింది. సూర్య తన పాత్రలో గొప్పగా నటించాడు. నజ్రియా, నస్లేన్ అద్భుతంగా చేశారు. జిత్తు మాధవన్ రచన, తెరకెక్కించిన విధానం చాలా బాగున్నాయి. ప్రతి విభాగంలోనూ సినిమా ఆకట్టుకుంది. కచ్చితంగా చూడాల్సిన చిత్రాల్లో సీన్ ఒకటి" అంటూ మహేశ్‌బాబు ప్రశంసించారు. జిత్తు మాధవన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సూర్య పోలీస్ అధికారిగా నటించారు. క్రైమ్, కామెడీ అంశాలతో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 6న ప్రేక్షకుల ముందుకొచ్చింది. విడుదలైన తొలి మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించి బాక్సాఫీస్ వద్ద జోరు చూపించింది.



ముందు అమ్మ ఒప్పుకోలేదు!

సినిమాల్లోకి రావాలన్న తన నిర్ణయంపై ఆమె తల్లి, దివంగత నటి శ్రీదేవి మొదట అంత ఆసక్తి చూపలేదని అన్నారు బాలీవుడ్ కథానాయిక జాన్వీ కపూర్. ఎప్పటికప్పుడు పలు సందర్భాల్లో తన తల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటుంటారు జాన్వీ. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సినిమాల్లోకి రావాలన్న నిర్ణయంపై తన తల్లి సూచనల గురించి పలు ఆసక్తికరమైన విషయాల్ని పంచుకున్నారు.

"నేను సినిమాల్లో నటించాలన్న నిర్ణయాన్ని అమ్మకు చెప్పినప్పుడు మొదట ఆమె పూర్తిగా ఒప్పుకోలేదు. సినిమా రంగంలో ఉండాలంటే జీవితాంతం నటనకే అంకితమై ఉండాలన్నారు. ఈ వృత్తిలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి, పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అమ్మ చెప్పారు. అంతకు ముందు ఆమెకు నాపై అంత నమ్మకం ఉండేది కాదు. కానీ, నా ముక్కు సర్జరీ తర్వాతే అమ్మ నాలో నటిగా కొనసాగే లక్షణాలు ఉన్నాయని సినిమాల్లోకి రావడానికి అంగీకరించారు" అని చెప్పారు జాన్వీ.



అరేబియా షేర్

కథానాయకుడు ధనుష్, అగ్రహీరో మమ్ముట్టి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'ఓం'. సాయి పల్లవి, శ్రీలీల కథానాయికలు. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించారు. శ్రద్ధా అగర్వాల్, ధనుష్, అజ్మత్ సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 20న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ఇటీవల ఈ సినిమా నుంచి 'షేర్ ఆఫ్ అరేబియా..' అంటూ సాగే పాటని విడుదల చేసింది. స్టైలిష్ లుక్కుల్లో మమ్ముట్టి, ధనుష్‌ల స్వాగ్‌తో కూడిన సన్నివేశాలతో సాగుతున్న ఈ పాట ఆకట్టుకుంటుంది. ఈ గీతాన్ని సాయి అభ్యంకర్ స్వరపరిచి తమిళ అధవన్‌తో కలిసి ఆలపించారు.

కాకా వేట షురూ

'వాల్తేరు వీరయ్య' విజయం తర్వాత కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు బాబీ కొల్లి కలయికలో రూపొందుతున్న కొత్త సినిమా 'కాకా'. వెంకట్ కే నారాయణ నిర్మిస్తున్నారు. అనస్వర రాజన్, అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఈ నేపథ్యంలోనే దీపావళి సందర్భంగా ఈ సినిమా నుంచి కొత్త లుక్‌ని విడుదల చేశారు. అందులో చిరు వర్షంలో పచ్చని పొలాల మధ్య వేట కొడవలి పట్టుకుని యాక్షన్ కోణంలో ఆసక్తికరంగా కనిపించారు. ఇది తండ్రీ - కూతుళ్ల అనుబంధాలతో ముడిపడిన భారీ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. చిరంజీవి ఇందులో రెండు కోణాలున్న పాత్రలో అలరించనున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 13న థియేటర్లలోకి రానుంది. ఈ సినిమాకి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: విజయ్ కార్తీక్ కన్నన్.



Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775